

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 22-08-2026 | సంపుటి - 31 | సంచిక - 89 | రూ : 4 | పేజీలు: 8




## హెజోలో కెమికల్ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం

- రియాక్టర్ పేలి 10మందికి తీవ్ర గాయాలు.. ఇద్దరి పరిస్థితి విషమం
- మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది.. క్షతగాత్రులను హైదరాబాద్‌కు తరలింపు

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దోతిగూడెం శివారులోని హెజీలో ల్యాబొరేటరీ కెమికల్ కంపెనీలో శుక్రవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రియాక్టర్ పేలడంతో ఒక్కసారిగా పెద్ద శబ్దం వినిపించడంతో పాటు మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటనలో సుమారు 10మందికి పైగా కార్మికులు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

*** రియాక్టర్ పేలడంతో.. ఇద్దరు పరిస్థితి విషమం.. పలువురికి గాయాలు***

కంపెనీలోని సీ బ్లాక్‌లో సుమారు 18 మంది కార్మికులు నైట్ షిఫ్ట్‌లో విధులు

తరువాయి 2లో

# తెలంగాణలో విద్యాభివృద్ధికి సహకరించండి

- ఆక్స్‌ఫర్డ్ వర్సిటీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానం
- అక్కడి విద్యావేత్తలతో సమగ్ర చర్చలు
- తెలంగాణ యువత, ఉద్యోగ నిపుణులతో కలిసి పనిచేసేందుకు ఆక్స్‌ఫర్డ్ ప్రతినిధుల ఆసక్తి



హైదరాబాద్: తెలంగాణలో విద్యాభివృద్ధికి సహకరించాలని, రాష్ట్రంలో విద్యాపరమైన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. లండన్‌లోని ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులను ఆహ్వానించారు. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందంతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం 900 ఏళ్ల చరిత్ర కలిగిన ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీని సందర్శించారు. రాష్ట్రంతో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ భాగస్వామ్యం, యువతకు ప్రపంచస్థాయి విద్య, పరిశోధన అవకాశాలు కల్పించే అంశాలపై అక్కడి విద్యావేత్తలతో విస్తృతంగా చర్చించారు. ఆ యూనివర్సిటీ పరిధిలోని బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌కు చెందిన ప్రొఫెసర్ మాయా ట్యూడర్, బేలియోల్ కాలేజీకి చెందిన ప్రొఫెసర్ ఫైసల్ దేవ్జీతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్‌ను వారికి సమగ్రంగా వివరించారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రణాళికలు, చేపడుతున్న చర్యలను తెలియజేశారు. యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కార్యక్రమాలను, ప్రత్యేక పరిశోధన

తరువాయి 2లో




## ఎకరా రూ.264 కోట్లు

- రాయదుర్గంలో రికార్డు ధర 2లో
- 5.25 ఎకరాల వేలంతో ప్రభుత్వానికి రూ.1,386 కోట్లు

## ఏకాంత నిర్బంధం వల్లే నా ఆరోగ్యం క్షీణించింది




- కోర్టు ఆదేశాలతో ఆసుపత్రిలో ఇమ్రాన్ ఖాన్‌కు వైద్య పరీక్షలు
- ఇమ్రాన్ తో మాట్లాడిన ఆయన సోదరి ఉజ్మా ఖాన్
- ఒంటరిగా ఉంచడం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందంటున్న వైద్య నిపుణులు

2లో

**ఇండిగో వెబ్‌సైట్‌కు మళ్లీ అంతరాయం**

## గోల్కొండ కోట సమీపంలో బయటపడ్డ పురాతన సొరంగం



- కుతుబ్ షాహీ కాలం నాటిదిగా భావిస్తున్న అధికారులు
- అగ్నివీరుల శిక్షణ కోసం భూమి చదును చేస్తుండగా గుర్తింపు
- సమాచారం అందుకుని రంగంలోకి దిగిన పురావస్తు శాఖ
- సొరంగం చూసేందుకు భారీగా తరలివచ్చిన స్థానికులు

హైదరాబాద్‌లోని చారిత్రాత్మక గోల్కొండ కోట సమీపంలో ఒక పురాతన సొరంగం బయటపడింది. ఇది కుతుబ్ షాహీ కాలం నాటిదిగా అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అగ్నివీరుల శిక్షణ నిమిత్తం భూమిని చదును చేస్తుండగా ఈ సొరంగ

తరువాయి 2లో

## రాయదుర్గం భూముల వేలం..
## సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

- రాయదుర్గం పాన్ మక్తా భూముల వేలంపై జోక్యానికి సుప్రీంకోర్టు నిరాకరణ
- వేలాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
- గచ్చిబౌలి భూములకు, ఈ భూములకు సంబంధం లేదన్న తెలంగాణ ప్రభుత్వం
- ఏవైనా అభ్యంతరాలుంటే హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచన



తెలంగాణలోని రాయదుర్గం పాన్ మక్తా భూముల వేలం ప్రక్రియలో జోక్యం చేసుకోవడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ వేలాన్ని నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఏవైనా అభ్యంతరాలు ఉంటే హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) రాయదుర్గం పాన్ మక్తాలోని సుమారు 11 ఎకరాల భూమిని వేలం వేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎకరాకు కనీస ధరను రూ.175 కోట్లుగా నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని

తరువాయి 2లో

## మయన్మార్ బౌద్ధ ఆశ్రమంపై వైమానిక దాడి..
## 14 మంది మృతి!

- బౌద్ధ ఆశ్రమంపై సైన్యం వైమానిక దాడి
- ధ్యాన కార్యక్రమంలో పాల్గొన్న 14 మంది మృతి, 20 మందికి గాయాలు
- సగయింగ్ రీజియన్‌లో శుక్రవారం ఉదయం ఈ ఘటన
- మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నట్లు వెల్లడి



మయన్మార్‌లో మరో ఘోరం చోటుచేసుకుంది. సెంట్రల్ సగయింగ్ ప్రాంతంలోని ఒక బౌద్ధ ఆశ్రమంపై సైనిక ప్రభుత్వం జరిపిన వైమానిక దాడిలో 14 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆశ్రమంలో ధ్యాన కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఈ దాడి జరగడం పెను విషాదాన్ని నింపింది. మ్యాంగ్ టౌన్‌షిప్‌లోని స్వెల్ లే ఓ గ్రామంలో ఉన్న బౌద్ధ ఆశ్రమంలో వారం రోజుల పాటు ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో ప్రజలంతా ధ్యానంలో నిమగ్నమై ఉండగా, సైనిక యుద్ధ

తరువాయి 2లో

## సిమ్ కార్డు మోసాలకు చెక్..
## ఆగస్టు 24 నుంచి కొత్త నిబంధనలు..

- ఒక వ్యక్తి పేరు మీద ఇచ్చే సిమ్‌ల సంఖ్యపై పరిమితి విధించిన ప్రభుత్వం
- 'సంచార్ సాథి' పోర్టల్ ద్వారా మీ పేరుపై ఎన్ని సిమ్‌లు ఉన్నాయో తెలుసుకునే వీలు
- మీకు తెలియని నంబర్లు ఉంటే వెంటనే రిపోర్ట్ చేసే సౌకర్యం
- సిమ్ కార్డుల ద్వారా జరిగే మోసాలను అరికట్టడమే ఈ



### నిబంధనల ముఖ్య ఉద్దేశం

దేశంలో సిమ్ కార్డుల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం కీలక నిబంధనలను అమల్లోకి తీసుకురానుంది. సిమ్ కార్డుల ద్వారా జరుగుతున్న మోసాలు, నేరాలను అరికట్టే లక్ష్యంతో ఒక వ్యక్తి పేరు మీద జారీ చేసే సిమ్‌ల సంఖ్యపై పరిమితి విధిస్తూ

తరువాయి 2లో

# హెజోలో కెమికల్ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దోతిగూడెం శివారులోని హేజీలో ల్యాబొరేటరీ కెమికల్ కంపెనీలో శుక్రవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రియాక్టర్ పేలడంతో ఒక్కసారిగా పెద్ద శబ్దం వినిపించడంతో పాటు మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటనలో సుమారు 10మందికి పైగా కార్మికులు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

***రియాక్టర్ పేలడంతో.. ఇద్దరు పరిస్థితి విషమం.. పలువురికి గాయాలు**

కంపెనీలోని సీ బ్లాక్‌లో సుమారు 18 మంది కార్మికులు నైట్ షిఫ్ట్‌లో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒక్కసారిగా రియాక్టర్ పేలినట్లు సమాచారం. పేలుడు ధాటికి అక్కడ పనిచేస్తున్న పలువురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో కంపెనీలో ఒక్కసారిగా భయాందోళన వాతావరణం నెలకొంది. పేలుడు ధాటికి తీవ్రంగా గాయపడిన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వారికి సంఘటనా స్థలంలోనే సీపీఆర్ చికిత్స అందించి, అనంతరం అంబులెన్సుల ద్వారా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు తెలిసింది. ఇతర క్షతగాత్రులను కూడా సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు.

*** సంఘటనా స్థలానికి పోలీసులు:**

ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకుని ఎగిసిపడుతున్న మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. కంపెనీలో మరెవరైనా చిక్కుకున్నారా అనే కోణంలోనూ సహాయక చర్యలు కొనసాగించారు.




*** ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది:**

భారీ పేలుడు, అగ్నిప్రమాదానికి ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. రియాక్టర్‌లో సాంకేతిక లోపమా.. మరేదైనా కారణమా అనే అంశాలపై తెలియాల్సి ఉంది. పూర్తి వివరాలు అధికారుల విచారణ అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

***రియాక్టర్ పేలుడు శబ్దానికి ఉలిక్కిపడ్డ పరిసర గ్రామాలు***

రియాక్టర్ భారీ శబ్దంతో పేలడంతో పరిసర గ్రామాల ప్రజలు ఒకసారిగా ఉలిక్కిపడ్డారు. నిద్రలోకి జారుకున్న పలువురు లేచారు. ఏం జరిగిందోనని ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమల్లో జరిగే ప్రమాదాల పట్ల భయాందోళనలకు గురయ్యారు. పరిశ్రమ వద్దకు భారీగా ఆయా గ్రామస్తుల ప్రజలు చేరుకున్నారు. పరిశ్రమకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పరిశ్రమలతో మా గ్రామాలు కనుమలుగయ్యే పరిస్థితి నెలకొందని గోడువెల్లబోసుకున్నారు.

# టెండర్లకు అడ్డంగా సిండికేట్

హైదరాబాద్: రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరాకు కీలకమైన.. కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం, కరెంటు సరఫరా వ్యవస్థ విస్తరణ పనుల టెండర్లు ముందుకు సాగడం లేదు. వీటి గడువును ట్రాన్స్‌కో వరుసగా పొడిగిస్తున్నా.. ఒక్క కంపెనీ కూడా ముందుకు రావడం లేదు. తాము కోరుకున్న స్థాయిలో రేట్లు పెంచేదాకా టెండర్లు వేసేది లేదంటూ పలు ప్రైవేటు కంపెనీలు 'సిండికేట్'గా మారడమే దీనికి ప్రధాన కారణంగా అధికార వర్గాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలో విద్యుత్ మౌలిక వసతుల విస్తరణకు కీలకమైన ఈ పనులకు టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లను ఎంపిక చేయాల్సి ఉంది. అయితే ఒకటి కాదు.. రెండు కాదు.. కొన్ని టెండర్లకు 7 నుంచి 9 సార్లు గడువు పొడిగించినా స్పందన లేదని ఇంజినీర్లు చెబుతున్నారు.

**ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులపై ప్రభావం...**

టెండర్ల ఆలస్యంతో.. సబ్‌స్టేషన్లు, విద్యుత్ పంపిణీ వ్యవస్థ ఆధునికీకరణ పనుల్లో జాప్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులపైనా ప్రభావం పడుతోంది. ఉదాహరణకు.. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌కు కేంద్రం మంజూరు చేసిన 'నిమ్జ్' ప్రాజెక్టుకు నిరంతర కరెంటు సరఫరా కోసం 220 కేవీ భారీ సబ్‌స్టేషన్ అత్యవసరంగా నిర్మించాలని తలపెట్టారు. 2026 మే 20న ట్రాన్స్‌కో టెండర్ పిలిచి జూన్ 10లోగా దాఖలు చేయాలని గడువు విధించింది. ఒక్క కంపెనీ కూడా టెండర్ వేయనందున వరుసగా ఇప్పటికి ఎనిమిది సార్లు గడువు తేదీని పొడిగిస్తూ వచ్చారు. అలాగే డోర్నకల్‌లో 132 కేవీ సబ్‌స్టేషన్ అత్యవసరంగా నిర్మించడానికి పిలిచిన టెండర్ల గడువును ఇప్పటికి ఏడుసార్లు పొడిగించారు. పెద్దపల్లి జిల్లా రామగుండంతోపాటు ఆలేరు, నెక్కొండలలోనూ 132 కేవీ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి టెండర్ల దాఖలు గడువును ఏకంగా 9 సార్లు పొడిగించారు. ఇలా నెలలు గడిచిపోతుండటంతో.. నిరంతర కరెంటు సరఫరా, గ్రిడ్ నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇంజినీర్లు ఆందోళన చెందుతున్నారు.

# తెలంగాణలో విద్యాభివృద్ధికి సహకరించండి

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్‌లో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసి.. తెలంగాణ యువతకు, ఉద్యోగ నిపుణులకు ప్రపంచస్థాయి విద్యా, పరిశోధన అవకాశాలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కీలక సమావేశంలో సీఎం కార్యాలయ సలహాదారు, ఎక్స్‌అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ జాతీయ విద్యా విధానం కింద విదేశీ వర్సిటీలకు అందుబాటులో ఉన్న అవకాశాలపై ఆయన సమగ్ర ప్రజంటేషన్ ఇచ్చారు. తెలంగాణలో విదేశీ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలు, వాటికి లభించే ప్రయోజనాలను వివరించారు.

**గ్లోబల్ సమిట్‌కు రండి**

తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు ప్రొఫెసర్లు మాయా ట్యూడర్, ఫైసల్ దేవ్జీ సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర యువత, ఉద్యోగ నిపుణులతో కలిసి పనిచేయడానికి ఆసక్తి వ్యక్తం చేశారు. డిసెంబరు 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌కు ప్రతినిధి బృందాన్ని పంపాలని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రతినిధులను తెలంగాణ బృందం ఆహ్వానించింది. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చారిత్రక సోమర్‌విల్ కాలేజీని సందర్శించారు. ఈ కాలేజీలో దివంగత ప్రధాని ఇందిరాగాంధీ చదువుకోగా అక్కడున్న ఆమె చిత్రపటాన్ని వీక్షించారు.

# గోల్కొండ కోట సమీపంలో బయటపడ్డ పురాతన సొరంగం

(మొదటిపేజీ తరువాయి)

మార్గం అనుకోకుండా వెలుగులోకి వచ్చింది. గోల్కొండ కోట పరిసర ప్రాంతమైన అత్తాపూర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. అగ్నివీరుల శిక్షణ కోసం గోల్కొండ ఆర్టిలరీ అధికారులు ఎక్స్‌కవేటర్‌తో భూమిని ఎత్తుపల్లాలు లేకుండా మారుస్తుండగా, భూగర్భంలోని ఈ నిర్మాణం బయటపడింది. వెంటనే స్పందించిన అధికారులు పనులను నిలిపివేసి, కేంద్ర పురావస్తు శాఖ అధికారులకు సమాచారం అందించారు. భారీ రాతి పలకలతో కప్పి ఉన్న ఈ సొరంగంలోకి వెళ్లేందుకు వీలుగా మార్గం స్పష్టంగా కనిపిస్తోంది. సాధారణంగా జనసంచారం తక్కువగా ఉండే ఈ ప్రాంతంలో సొరంగం బయటపడిందన్న వార్త తెలియడంతో స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. దీంతో పోలీసులు ముందుజాగ్రత్త చర్యగా ఆ ప్రాంతంలో పికెట్ ఏర్పాటు చేశారు. ఈ సొరంగం పొడవు ఎంత? లోపల ఏవైనా చారిత్రక కళాఖండాలు ఉన్నాయా? అనే అంశాలపై స్థానికులు, చరిత్రకారుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. పురావస్తు శాఖ చేపట్టబోయే తవ్వకాలతో మరిన్ని కీలక వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# సిమ్ కార్డు మోసాలకు చెక్..
# ఆగస్టు 24 నుంచి కొత్త నిబంధనలు..

(మొదటిపేజీ తరువాయి)

కొత్త మార్గదర్శకాలను సిద్ధం చేసింది. ఈ కొత్త నిబంధనలు ఆగస్టు 24 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి. ఇప్పటివరకు ఒక వ్యక్తి ఐడీపై టెలికాం కంపెనీలు దాదాపు 9 సిమ్ కార్డుల వరకు జారీ చేసే వెసులుబాటు ఉండేది. కానీ, ఈ విధానాన్ని దుర్వినియోగం చేస్తూ కొందరు ఇతరుల గుర్తింపు కార్డులపై సిమ్‌లు తీసుకుని ఆర్థిక మోసాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగుచూశాయి. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.

*** మీ పేరుపై ఎన్ని సిమ్‌లు యాక్టివ్‌గా ఉన్నాయి?**

చాలామందికి తమ పేరు మీద ఎన్ని సిమ్ కార్డులు యాక్టివ్‌గా ఉన్నాయో కూడా తెలియదు. గతంలో ఎప్పుడో తీసుకుని వాడకుండా పక్కన పడేసిన సిమ్‌లు కూడా యాక్టివ్‌గానే ఉండవచ్చు. మరికొన్నిసార్లు మనకు తెలియకుండానే మన ఐడీ ప్రూఫ్‌లతో ఇతరులు సిమ్‌లు తీసుకునే ప్రమాదం కూడా ఉంది. ఇటువంటి సమస్యలకు పరిష్కారం చూపేందుకు కేంద్ర ప్రభుత్వం 'సంచార్ సాథి' పేరుతో ఒక ప్రత్యేకమైన పోర్టల్, యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా మీ పేరు మీద ఎన్ని మొబైల్ కనెక్షన్లు ఉన్నాయో సులభంగా తెలుసుకోవచ్చు.

*** 'సంచార్ సాథి' ద్వారా చెక్ చేసుకునే విధానం:**

ప్రతి ఒక్కరూ తమ ఐడీపై ఉన్న సిమ్ కార్డుల వివరాలను తనిఖీ చేసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం కింద సూచించిన పద్ధతిని అనుసరించాలి.

1. ముందుగా మీ ఫోన్ లేదా కంప్యూటర్‌లో సంచార్ సాథి అధికారిక వెబ్‌సైట్ (sancharsaathi.gov.in) ను ఓపెన్ చేయాలి. లేదా యాప్ స్టోర్ నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
2. హోమ్ పేజీలో కనిపించే 'నో యువర్ మొబైల్ కనెక్షన్స్' (Know your mobile connections) అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి.
3. ఆ తర్వాత మీ 10 అంకెల మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేసి, కింద ఉన్న క్యాప్చా (CAPTCHA) కోడ్‌ను టైప్ చేయాలి.
4. వెంటనే మీ మొబైల్ నంబర్‌కు ఒక ఓటీపీ (OTP) వస్తుంది. ఆ ఓటీపీని ఎంటర్ చేసి లాగిన్ అవ్వాలి.
5. లాగిన్ అయిన వెంటనే మీ ఐడీపై రిజిస్టర్ అయిన అన్ని మొబైల్ నంబర్ల జాబితా స్క్రీన్‌పై కనిపిస్తుంది.

ఈ జాబితాను జాగ్రత్తగా పరిశీలించి, అందులో మీకు తెలియని లేదా మీరు ప్రస్తుతం వాడకుండా ఉన్న నంబర్లు ఏవైనా ఉంటే, వాటిని అక్కడికక్కడే రిపోర్ట్ చేసే అవకాశం కూడా ఈ పోర్టల్‌లో ఉంది. 'నాట్ మై నంబర్' (Not My Number) లేదా 'నాట్ రిక్వైర్డ్' (Not Required) అనే ఆప్షన్లను ఎంచుకుని వాటిని బ్లాక్ చేయమని కోరవచ్చు. ఈ కొత్త నిబంధనల ప్రకారం టెలికాం సంస్థలు కూడా తమ వ్యవస్థలను అప్‌డేట్ చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇకపై ఎవరైనా పరిమితికి మించి సిమ్ కార్డు కోసం దరఖాస్తు చేస్తే, వారి ఫోటో ఐడీ ఆధారిత డేటాబేస్ ద్వారా వెంటనే గుర్తించి, కొత్త సిమ్ జారీని నిలిపివేసేలా టెలికాం కంపెనీలు చర్యలు చేపట్టనున్నాయి. ఈ చర్యల ద్వారా సిమ్ స్వాప్ మోసాలు, సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

# రాయదుర్గం భూముల వేలం..

(మొదటిపేజీ తరువాయి)

సవాల్ చేస్తూ జువ్వాడి ప్రణయ సింహారావు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది నీరజ్ కిషన్ కౌల్ వాదనలు వినిపిస్తూ, గతంలో కంచ గచ్చిబౌలిలోని భూముల వేలాన్ని సుప్రీంకోర్టు నిలిపివేసిందని, ప్రస్తుతం ప్రభుత్వం అవే రక్షిత భూములను వేలం వేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అయితే, తెలంగాణ ప్రభుత్వం తరపున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ ఈ ఆరోపణలను తోసిపుచ్చారు. పిటిషనర్ కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన వాదించారు. ప్రస్తుతం వేలానికి ఉంచిన రాయదుర్గం భూములకు, గతంలో స్టే ఇచ్చిన కంచ గచ్చిబౌలి భూములకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ రెండు ప్రాంతాల మధ్య దాదాపు 5 కిలోమీటర్ల దూరం ఉందన్న విషయాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాయదుర్గం భూముల వేలం ప్రక్రియకు మార్గం సుగమమైంది.

## ఇండిగో వెబ్‌సైట్‌కు మళ్లీ అంతరాయం.. బుకింగ్స్‌కు బ్రేక్

- **వెబ్ చెక్-ఇన్, మొబైల్ యాప్ లాగిన్‌లోనూ సమస్యలు**
- **ప్రధాన రిజర్వేషన్ ప్లాట్‌ఫామ్‌లో సాంకేతిక లోపమే కారణమన్న ఇండిగో**
- **వెబ్‌సైట్‌లో కొందరికి 'నో డేటా అవైలబుల్' సందేశం**
- **సమస్యను పరిష్కస్తున్నామని సంస్థ ప్రకటన**
- **సేవలు పూర్తిగా ఎప్పటికి పునరుద్ధరిస్తారో లేని స్పష్టత**

దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగో ఆన్‌లైన్ సేవలకు శుక్రవారం మరోసారి అంతరాయం ఏర్పడింది. దీంతో పలువురు ప్రయాణికులు విమాన టికెట్లు బుక్ చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెబ్ చెక్ఇన్ సేవలు కూడా కొంతమందికి అందుబాటులో లేకపోయాయి. మొబైల్ యాప్‌లో లాగిన్ కావడంలోనూ సమస్యలు తలెత్తినట్లు ప్రయాణికులు తెలిపారు. ఈ సమస్యపై ఇండిగో స్పందించింది. తమ ప్రధాన రిజర్వేషన్ ప్లాట్‌ఫామ్‌లో అడపాదడపా సాంకేతిక సమస్యలు వస్తున్నట్లు వెల్లడించింది. దీనివల్ల కొందరు వినియోగదారులు ఆన్‌లైన్ సేవలను పొందడంలో ఇబ్బంది పడవచ్చని తెలిపింది. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు తమ బృందాలు టెక్నాలజీ భాగస్వామితో కలిసి అత్యవసరంగా పనిచేస్తున్నట్లు ఇండిగో పేర్కొంది. అంతరాయం సమయంలో విమాన బుకింగ్ సేవలు తెరవడానికి ప్రయత్నించిన వారికి వెబ్‌సైట్‌లో 'నో డేటా అవైలబుల్' సందేశం కనిపించింది. పలువురు ప్రయాణికులు ఇండిగో అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా ఫిర్యాదులు చేశారు. బుకింగ్స్ విఫలమవుతున్నాయని, వెబ్ చెక్ఇన్ కావడం లేదని, చెల్లింపులకు నిర్ధారణ సందేశాలు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. వారం వ్యవధిలో ఇండిగో రిజర్వేషన్ వ్యవస్థలో రెండోసారి సమస్య తలెత్తడం ప్రయాణికులను ఆందోళనకు గురిచేస్తోంది. రెండు రోజుల క్రితమే ఇదే తరహా అంతరాయం ఏర్పడింది. తాజా సమస్యకు కారణమేంటో, ఏ టెక్నాలజీ భాగస్వామితో కలిసి పరిష్కార చర్యలు చేపడుతున్నారో ఇండిగో వెల్లడించలేదు. సేవలు పూర్తిస్థాయిలో ఎప్పటికి పునరుద్ధరిస్తారన్న దానిపైనా స్పష్టత ఇవ్వలేదు.

# తక్షణ ముప్పుగానే పాక్.. దీర్ఘకాల పోటీ చైనాతోనే: నరవణె

ఉగ్రవాద నిర్మూలన దృష్ట్యా భారత్ ఇప్పటికైతే పాకిస్థాన్‌ను తక్షణ ముప్పుగా చూస్తోందని.. అందుకే ఆ దేశంపై ప్రధానంగా దృష్టి సారించిందని ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణె అన్నారు. కానీ, మన దేశానికి అనేక రంగాల్లో దీర్ఘకాలిక పోటీదారు మాత్రం చైనానే అని పేర్కొన్నారు. తన కొత్త పుస్తకం 'ది క్యూరియస్ అండ్ ది క్లాసిఫైడ్: అన్‌ఎర్తింగ్ మిలిటరీ మిథ్స్ అండ్ మిస్టరీస్' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ''పాకిస్థాన్, చైనాతో మన దేశం యుద్ధాలు చేసింది. వాటితో సరిహద్దు వివాదాలూ ఉన్నాయి. అందువల్ల వాటిపై మనం దృష్టి సారిస్తూనే ఉంటాం. కానీ, ఈ రెండు దేశాలు పూర్తిగా భిన్నమైనవి. పాక్, చైనా నుంచి ఎదురవుతున్న సవాళ్లలో తేడా ఉంటుంది. ప్రస్తుతానికి పాక్ నుంచి ఉగ్రవాద ముప్పు కొనసాగుతున్నందున ఆ దేశంపై భారత్ తక్షణ దృష్టిసారించింది. కానీ, దీర్ఘకాలంలో చైనా మనకు ప్రధాన పోటీదారు కాబోతోంది. రాజకీయం, ఆర్థికం, వాణిజ్యం, సైనిక వ్యవహారాల్లో భారత్



చైనా పరస్పరం పోటీపడనున్నాయి. ఇలాంటి పోటీ ఉన్నప్పుడు ఇరు దేశాల మధ్య కొన్ని ఘర్షణలు ఉండటం సహజమే. అందువల్ల బలమైన సైనిక ప్రతిఘటనను ఇస్తూనే.. చైనాతో ఉన్న సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి'' అని జనరల్ నరవణె వివరించారు. అదే సమయంలో ఎలాంటి ముప్పులనైనా ఎదుర్కొనేందుకు భారత్ సైనికపరంగా సంసిద్ధతతో ఉండాలని నరవణె సూచించారు. శాంతి కావాలంటే.. యుద్ధానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలన్నారు. ''నిజ జీవితంలోనూ, భౌగోళిక రాజకీయాల్లోనూ మీ పొరుగువారిని మీరు ఎంచుకోలేరు. అందువల్ల ఉన్న పరిస్థితుల్లో ఎలా మెరుగ్గా ఉండగలమనే దానిపైనే ఆలోచించాలి. పొరుగు దేశం అల్లకల్లోలంగా ఉంటే మనం స్థిరంగా ఉండలేం. శరణార్థులు, స్మగ్లింగ్, మాదకద్రవ్యాలు, ఆయుధాల అక్రమ రవాణా వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది'' అని ఆర్మీ మాజీ చీఫ్ వ్యాఖ్యానించారు. అందువల్ల పొరుగు దేశాలు స్థిరంగా ఉండేందుకు వాటికి సాయం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2019 నుంచి 2022 వరకు నరవణె సైన్యాధిపతిగా పనిచేశారు.

## మయన్మార్ బౌద్ధ ఆశ్రమంపై వైమానిక దాడి.. 14 మంది మృతి!

(మొదటిపేజీ తరువాయి)

విమానం ఆశ్రమ ప్రాంగణంలో బాంబు దాడికి పాల్పడింది. ఈ దాడిలో ముగ్గురు మహిళలతో సహా 14 మంది అక్కడికక్కడే మృతి చెందగా, మరో 20 మందికి పైగా గాయపడ్డారని మ్యాంగ్ టౌన్‌షిప్ సివిల్ డిఫెన్స్ అండ్ సెక్యూరిటీ ఆర్గనైజేషన్ ప్రతినిధి వెల్లడించారు. మాండలే నగరానికి పశ్చిమాన సుమారు 75 కిలోమీటర్ల దూరంలో ఈ గ్రామం ఉంది. మయన్మార్‌లో సైనిక ప్రభుత్వం, ప్రజాస్వామ్య అనుకూల శక్తులు, స్థానిక సాయుధ వర్గాల మధ్య నిరంతరం ఘర్షణలు జరుగుతున్నాయి. ముఖ్యంగా సగయింగ్ ప్రాంతంలో ఇరు పక్షాల మధ్య పోరు తీవ్రస్థాయిలో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో సైన్యం జరుపుతున్న వైమానిక దాడుల వల్ల సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి.

# ఆఫీసులో అపరిశుభ్రత.. టాయిలెట్లు శుభ్రం చేసిన మంత్రి జూపల్లి

తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారుల నిర్లక్ష్యంపై వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయంలోని టాయిలెట్లను ఆయనే స్వయంగా శుభ్రం చేసి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మంత్రి జూపల్లి శుక్రవారం పెంట్లవెల్లి రెవెన్యూ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అక్కడ దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారంలో జరుగుతున్న జాప్యంపై ఆయన ఆరా తీశారు. అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన మంత్రి, ఆర్డీఓతో పాటు ఇతర సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో కార్యాలయంలోని మరుగుదొడ్లు అత్యంత అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించిన మంత్రి తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి: కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా,ప్రజా స్ఫూర్తి :అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులను ఆదేశించారు. శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వార్డులు, ప్రసూతి విభాగం, ఐసీయూ, రక్త పరీక్షల ల్యాబ్‌లను పరిశీలించిన కలెక్టర్.. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవలు, మందులు, సౌకర్యాలపై ఆరా తీశారు. సీజనల్ వ్యాధులతో బాధపడుతూ వచ్చే రోగుల ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. రోగులకు ఎలాంటి




అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కొత్త నియామకాలతో వైద్యులు, సిబ్బంది అందుబాటులోకి రావడం, మాతా శిశు సంరక్షణ సేవలు, ప్రసవాల సంఖ్య పెరగడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.గత నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అల్ట్రాసౌండ్ మిషన్ ప్రోబ్ సమస్యను పరిష్కరించి యంత్రాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. మహదేవ్‌పూర్ సామాజిక ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ నియామకానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాత్రి వేళల్లో వైద్యులు అందుబాటులో ఉండాలని, పాము, తేలు వంటి విషజంతువుల కాటుకు అవసరమైన మందులు, ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఈ తనిఖీలో ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. శ్రీకాంత్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్‌రెడ్డి, తహసీల్దార్ వసంతరావు, వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి రూ.2.50 లక్షల ఎల్.ఓ.సి అందజేత



జయశంకర్ భూపాలపల్లి జిల్లా,ప్రజా స్ఫూర్తి : అనారోగ్యంతో బాధపడుతున్న ఘనపురం మండలం బుద్ధారం గ్రామానికి చెందిన అల్లపు రమేష్‌కు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు రూ.2.50 లక్షల ఎల్.ఓ.సి అందజేశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ మేరకు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం ఎల్.ఓ.సి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అవసర సమయంలో ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యేకు రమేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, గణపురం పీఏసీఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా,ప్రజా స్ఫూర్తి: భూ భారతి, సాదా బైనామా, బల్క్ ల్యాండ్ సర్వే ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం చిట్యాల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్.. బల్క్ భూముల సర్వే, భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులు, ఎన్నికల జాబితా సవరణ ప్రక్రియపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాదా బైనామాకు సంబంధించిన 2,325, భూ భారతి కింద 93 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలిస్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి, నోటీసు ఇచ్చిన వ్యక్తి, స్వీకరించిన వ్యక్తి ఫొటోలను ఎన్నికల సంఘం పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. బల్క్ ల్యాండ్ సర్వే పూర్తయిన సర్వే నంబర్లపై సమగ్ర నివేదికలు సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.తనిఖీలో శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్‌రెడ్డి, తహసీల్దార్ వసంతరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాపు సీతాలక్ష్మి నివాసంలో వైభవంగా శ్రీ వరలక్ష్మీ వ్రతం



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం: కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి నివాసంలో శ్రావణమాసం శుక్రవారం వరలక్ష్మీ వ్రత వేడుకలు ఆధ్యాత్మిక శోభతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు .శ్రావణ మాస పవిత్రతను చాటుతూ భక్తిశ్రద్ధల నడుమ సాగిన ఈ వేడుకలు విశేషంగా ఆకట్టుకున్నాయి.విశేష అలంకరణల నడుమ వరలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు . అనంతరం ఆడపడుచులు ఒకరికొకరు సాంప్రదాయబద్ధంగా వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో ప్రత్యేక ఆకర్షణగా కాపు జినిత్ ఈశ్వరి దంపతుల పుత్రిక మహాలక్ష్మిని (గుణద్య) ఆడపడుచులు, ముత్తైదువులు ఆశీర్వదించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో మహిళల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో రికార్డు స్థాయి లో అభివృద్ధి పనులు

**: ఎమ్మెల్యే కడియం**



జనగామ, ప్రజాస్ఫూర్తి : ఉమ్మడి జిల్లా లోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి అత్యధిక నిధులు మంజూరయ్యా యని, నియోజకవర్గంలో మును పెన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ని ర్వహించిన కొత్త డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లా డారు. పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ పరిధిలో చేపట్టిన రహదారి అభివృద్ధి పనులను ఏడాది లోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, రేషన్ కార్డు లబ్ధి దారులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు విద్యార్థి వసతిగృహానికి భూమి పూజ



ప్రజాస్ఫూర్తి , నల్లగొండ: నల్లగొండ పట్టణంలోని స్థానిక ఎన్ఆర్ఎస్ గార్డెన్స్ సమీపంలో మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహ ట్రస్టు నిర్మాణం కోసం శుక్రవారం భూమి పూజ కార్యక్రమం ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు నేతి రఘుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ భవన నిర్మాణం కోసం నిధులు సేకరించేందుకు తాము సహకరిస్తామని తెలియజేశారు. నల్గొండ జిల్లాలో ఉన్న మున్నూరు కాపు కుల బంధువులు అందరూ ఈ భవన నిర్మాణంలో పాలుపంచుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే చదువుకునే విద్యార్థుల కోసం హాస్టల్ సదుపాయం కల్పిస్తామని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మున్నూరు కాపు ఎమ్మెల్యేలు ఎంపీలు వివిధ హోదాలో ఉన్న రాజకీయ నాయకుల నుండి ఈ భవన నిర్మాణం కోసం నిధులు సేకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి తోకల వెంకటకృష్ణ కోశాధికారి నేతి ఉమామహేశ్వర్, గౌరవ అధ్యక్షులు కాటం సునీల్ ఉపాధ్యక్షులు మేకల వెంకన్న సహాయ కార్యదర్శి రామగిరి వెంకటేశ్వర్లు కార్యవర్గ సభ్యులు కంచనపల్లి జవహర్ లాల్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు తూడి జనార్దన్ పటేల్ ,నాగులంచ స్వామి ట్రస్ట్ బోర్డు సభ్యులు వాసుదేవుల వెంకట నరసయ్య ,శేషనాల రఘువీర్ వొలి సమీర్ కుమార్, గాలి వెంకటేశ్వరరావు, వైద్యం వెంకటేశ్వర్లు కేసిడి వెంకట నరసయ్య, నాగులపల్లి శ్యాంసుందర్, జువాజీ ఇంద్రయ్య, కంచి సత్యనారాయణ, పందిరి వేణు, వీడియో జర్నలిస్ట్ చేపూరి రవి, సంఘం నాయకులు పందిరి వెంకటేశ్వర మూర్తి ,సుధాకర్ ,వసంతరావు,పంతులు శ్రీనివాస్ ప్రవీణ్ పజ్జూరి గిరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల్లో తక్షణం ఫైర్ సేఫ్టీ తనిఖీలు చేపట్టాలి



ప్రజాస్ఫూర్తి, భైంసా: నిర్మల్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో తక్షణమే ఫైర్ సేఫ్టీ తనిఖీలు చేపట్టి, విద్యార్థుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం () నిర్మల్ జిల్లా కార్యదర్శి గడపాలే పరమేష్ డిమాండ్ చేశారు. పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో కనీస అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడటమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లో బహుళ అంతస్తుల భవనాల్లో కొనసాగుతున్న విద్యాసంస్థల్లో అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులు సురక్షితంగా బయటకు వెళ్లేందుకు అవసరమైన ఎమర్జెన్సీ ఎగ్జిట్లు, ఇతర భద్రతా ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా లేదా అన్నది అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని విద్యాసంస్థల్లో ఫైర్ ఎక్స్టింగ్విషర్లు ఉన్నప్పటికీ అవి పనిచేసే స్థితిలో ఉన్నాయా లేదా అన్నదానిపై పర్యవేక్షణ అవసరమని ఆయన పేర్కొన్నారు.జిల్లా విద్యాశాఖ, అగ్నిమాపక శాఖ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని పరమేష్ డిమాండ్ చేశారు. ఫైర్ సేఫ్టీ ఎన్ఓసీ, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, పనిచేసే అగ్నిమాపక పరికరాలు తదితర భద్రతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆయన కోరారు.అదేవిధంగా విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తుల సమయంలో ఎలా స్పందించాలి, సురక్షితంగా ఎలా బయటపడాలి అనే అంశాలపై క్రమం తప్పకుండా అవగాహన కార్యక్రమాలు, మాక్ డ్రిల్స్ నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావులేకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అన్ని విద్యాసంస్థల్లో సమగ్ర తనిఖీలు చేపట్టాలని పరమేష్ కోరారు.

## ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలందరికీ అందించడమే లక్ష్యం

*** జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



ప్రజాస్ఫూర్తి,నల్లగొండ : ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలందరికీ అందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ నల్గొండ జిల్లా, త్రిపురారం మండలం, లోక్యతండ గ్రామాన్ని సందర్శించి ఇంటింటా కాలినడకన తిరుగుతూ గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ పోయారు ముందుగా దాస్ అనే రైతును కలెక్టర్ పలకరిస్తూ ఎంత భూమిలో పంట సాగు చేస్తున్నారని? అడిగి తెలుసుకున్నారు. ఒక ఎకరం భూమిలో సాగు చేస్తున్నట్లు రైతు తెలపగా, మరో ఎకరంలో కందులు వంటి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు.గ్రామానికి చెందిన మరో వ్యక్తి తనకు పింఛన్ రావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, పరిశీలించి పింఛన్ వచ్చేలా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు. గ్రామంలో మంచినీటి సమస్యను ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సుమారు 40 కుటుంబాలకు నల్లా కనెక్షన్లు లేవని తెలిపారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి నీటి సరఫరా లైన్‌ను పరిశీలించి ఓహెచ్ఎస్ఆర్‌కు కనెక్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని చేపట్టాలని ఎంపీడీవోను ఆదేశించారు.గుడిసెలో నివసిస్తున్న ధనావత్ కృష్ణకుమారి ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలపగా, కలెక్టర్ వెంటనే ఆన్‌లైన్‌లో వివరాలను పరిశీలించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు.అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులు కేటాయించామని తెలిపారు.ఆశా కార్యకర్తలను కలిసి పిల్లలందరికీ అన్ని రకాల టీకాలు వేస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. గ్రామ పర్యటనలో ఆర్డీవో రమణారెడ్డి, తహసిల్దార్ జి .ప్రమీల, ఎంపీడీవో విజయ కుమారి,సర్పంచ్ జ్యోతి కాంతారావు, కార్యదర్శి నాగరాజు, ఎస్టీ సంగం శ్రీనివాస్ నాయక్, కాంతారావు, గ్రామస్తులు ఉన్నారు.

## సంతోషమాత ఆలయంలో ఘనంగా శ్రావణ వరలక్ష్మీ వ్రతోత్సవం

జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కేంద్రం లోని శ్రీ సంతోషమాత దేవాలయంలో శ్రావణ వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించు కుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధ లతో నిర్వహించారు. దీంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది. ప్రధాన అర్చకులు పాగం టి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవా రికి దివ్య అభిషేకాలు,విశేష అలంకర ణలు నిర్వ హించి ప్రత్యేక పూజలు చే శారు. అనం తరం మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన లు, వరలక్ష్మీ వ్రతాలను భక్తిశ్రద్ధలతో ఆచరించారు. ఈ సందర్భంగా స్థానిక భక్తులు అమ్మ వారిని దర్శించుకుని మొక్కులు చెల్లిం చుకున్నారు. వర లక్ష్మీ వ్రతం సందర్భంగా ఆలయానికి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంగణమంతా భక్తి భావంతో నిండిపోయింది.

## ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా,ప్రజా స్ఫూర్తి: శ్రావణ శుక్రవారం, వరలక్ష్మి వ్రతం సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజూర్‌నగర్‌లో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, ఆయన సతీమణి గండ్ర జ్యోతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గండ్ర దంపతులు మాట్లాడుతూ.. సామూహిక వరలక్ష్మి వ్రతంలో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషకరమన్నారు. స్వామివారి, అమ్మవారి ఆశీస్సులతో భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సెప్టెంబర్ 4 నుంచి 7 వరకు జరిగే ఆలయ వార్షికోత్సవ, పవిత్రోత్సవాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు.

## పోచమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

*** మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



రజాస్ఫూర్తి,షాద్నగర్:కొందుర్గ్ మండల కేంద్రంలో నిర్వహించిన పోచమ్మబోనాల ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలపై పోచమ్మ తల్లి కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన నిర్వాహకులకు, భక్తులకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, స్థానిక సర్పంచ్ ప్రభాకర్, ఉప సర్పంచ్ చందు, మాజీ సర్పంచులు రాజరామేశ్వర్ రెడ్డి, రాములు, వార్డు సభ్యులు సంజీవ, లింగం, నవీన్, శ్రీకాంత్, వాసూరి, వెంకటేష్, నాయకులు రెడ్డి నర్సింలు, దర్గా రామచంద్రయ్య, రజినీకాంత్, దయ్యాల శేఖర్, ఎల్లప్ప, శ్రీశైలం, శ్రీను, ఆనంతయ్య, ప్రకాష్, నర్సింహులు, బుచ్చయ్య తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ నియోజకవర్గ తెలంగాణ రక్షణ సేన కమిటీల నియామకం

*** సామాజిక న్యాయమే ధ్యేయం : నియోజకవర్గం ఇంచార్జ్ సీమల రమేష్ కురుమ**



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్: షాద్‌నగర్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన పార్టీని బలోపేతం చేసే దిశగా నియోజకవర్గ స్థాయి, వివిధ మండలాల నూతన అధ్యక్షులను, బాధ్యులను అధికారికంగా ఎంపిక చేశారు. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ సీమల రమేష్ కురుమ ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీల నియామకం పూర్తయినట్లు ప్రకటించారు. ఈ నియామకాల్లో భాగంగా షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడిగా రంగన్న గౌడ్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా ఎన్. ప్రవీణ, షాద్‌నగర్ యూత్ ప్రెసిడెంట్‌గా శ్రీకాంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. అలాగే ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడిగా లంకాల శ్రీనివాస్ రెడ్డి, చౌదరిగూడ మండల అధ్యక్షుడిగా కురుమ ఆంజనేయులు, కొందుర్గు మండల యూత్ ప్రెసిడెంట్‌గా హర్షవర్ధన్ ఎంపికయ్యారు. పార్టీ ప్రధాన సలహాదారుగా డి.వి.టి. వెంకటయ్యను నియమించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ సీమల రమేష్ కురుమ మాట్లాడుతూ కల్వకుంట్ల కవితమ్మ ఆశయమైన సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. నూతనంగా ఎంపికైన నాయకులు ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాగర్ శ్రీశైలంలో నుండి ఆంధ్రావాళ్లు నీటి దోపిడీకి పాల్పడుతుంటే
# జిల్లా మంత్రులు దద్దమ్మలుగా చూస్తున్నారు

* **మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి**

ప్రజాస్ఫూర్తి, నల్లగొండ:ఈ జిల్లా మంత్రులు చేతకాని దద్దమ్మలు నాగార్జున సాగర్ నీళ్లను అంధ్రప్రదేశ్ యథేచ్ఛగా దోచుకొని పోతున్న కూడా నోరు ముసుకున్నారని శ్రీశైలం నుండి నిత్యం నీటి దోపిడీ జరుగుతున్నదని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు శుక్రవారం బి ఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. జిల్లాలో ఈ ఇద్దరు మంత్రుల వల్ల వ్యవసాయం ఆగం అయిందని సాక్ష్యలతో సహా ఆంధ్ర నీటి దోపిడీని కళ్ళకు కట్టినట్లు చూపిస్తున కానీ ప్రభుత్వం లో చలనం లేదు అని విమర్శించారు. శ్రీశైలంలో పోతిరెడ్డిపాడు ద్వారా పొక్క పెట్టి నదిని మొత్తంన్నీ మళ్లించుకుంటున్నారని కేసీఆర్ ఉన్నన్ని రోజులు ఆంధ్ర వాల్ల ఆటలు సాగనివ్వలేదని సాగర్ ఓవర్ ఫ్లో అయి సముద్రం లో నీళ్లు వదిలినప్పుడు మాత్రమే పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తీసుకుపోవాలి అని నిబంధన ఉందన్నారు. పోతిరెడ్డిపాడు




ద్వారా నీటిని దోచుకొని రాయలసీమ లోని అన్ని ప్రాజెక్టులను ఫుల్ గా నింపుకున్నారు ఆంధ్ర ప్రభుత్వం నాగార్జున సాగర్ లో ఇప్పుడు ఉన్నటువంటి నీటి కంటే తక్కువ వున్నప్పుడు కూడా సాగు నీరు ఇచ్చిన ఘనత మా కేసీఆర్ దని 17 సార్లు వరుసగా నీళ్లు అందించాం అది మా ఘనత చెప్పి మరి నీళ్లు ఇచ్చి చూపినంఎడమ కాల్వ కింద ఉన్న లిఫ్ట్ లకు కూడా పుష్కలంగా నీళ్లు ఇచ్చినమన్నారు. ఇవ్వాళ సాగర్ లో 532 అడుగుల నీటి మట్టం ఉంది ఇప్పుడు ఎడమ కాల్వకు నీళ్లు చక్కగా ఇవ్వొచ్చుజిల్లా మంత్రులు నిద్ర మత్తులో జుగుతున్నారుకేవలం పదవుల భయంతో ఆంధ్రకు లొంగిపోయి బ్రతుకుతున్నారు రైతుల నోట్లో మట్టి కొడుతున్నారు ఎడమ కాల్వకు ఎందుకు నీళ్లు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలిఇప్పుడు 30 టీఎంసీ ల నీరు సాగర్ అవైలబుల్ ఉన్నయ్... వాటితో సాగు నీరు ఇవ్వొచ్చుసాగర్ లో ఓ యాగం చేసి చేతులు దులుపుకొన్నారురైతులుపంటలుపండనివ్వొద్దు అని కుట్ర చేస్తున్నారు మండిపడ్డారు.పంటలు పండితే బోనస్, యూరియా ఇవ్వాలని కావాలనే ఈ ప్రభుత్వం దొంగచాటుగా నిర్ణయం తీసుకుంది.... మంత్రి కోమటిరెడ్డి పిచ్చోడిలా నీళ్లు ఇవ్వం అని చెప్తున్నాడు.. కోమటిరెడ్డిని ఉత్తమ్ ని, ఈ ఎమ్మెల్యే లను గెలిపించి సాగర్ ఆయకట్టు రైతులు తప్పు చేశారన్నారు. ఇప్పటికైనా సాగర్ ఆయకట్టు రైతులు చైతన్యం కావలి... సాగర్ నీళ్లు మా హక్కు నీళ్లు ఎందుకు ఇవ్వరో చెప్పాలి ఆంధ్ర లో అక్కడ చక్కగా పంటలు సాగవుతున్నాయ్.. మరి మనకు నీళ్లు వద్దామనం అసలు హక్కుదారులం... మనకు ఇవ్వాళ తీవ్ర అన్యాయం జరుగుతుంది...వెంటనే ఎడమ కాల్వకు ,,మరియు లిఫ్ట్ లకు కూడా నీటిని విడుదల చేయాలి అని మా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి , నల్గొండ జెపి మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కరరావు, హుజూర్నగర్ ఇన్చార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి , నగరపార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్ పలువురు కార్పొరేటర్లు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకుని రావాలి




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరుతూ సూర్యాపేట పట్టణంలో యునైటెడ్ ట్రస్మా, ప్రైవేటు స్కూల్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వందలాది మంది ఉపాధ్యాయులు భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పలు వీధుల గుండా వారు ర్యాలీ నిర్వహిస్తూ మాదకద్రవ్యాల నుండి విద్యార్థులను కాపాడాలని, మాదకద్రవ్యాల విక్రయాన్ని అరికట్టాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఉపాధ్యాయుల సంరక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు నినాదాలు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కొండ మల్లేపల్లి లో గంజాయి కి అలవాటు పడిన విద్యార్థులు తమ ప్రవర్తన మార్చుకోవాలని మందలించినందుకు గాను ప్రిన్సిపాల్ రూపారెడ్డిని దారుణంగా హత్య చేశారని ఈ సంఘటన ఉపాధ్యాయ లోకాన్ని తీవ్ర భయభ్రాంతులకు చేస్తుందని వారు అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు మద్దతు ఇవ్వాలని వారి పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనించాలని, సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని అన్నారు. చెడు అలవాట్లు నేర్చుకునే వీడియోల వలన విద్యార్థులు పాడవుతున్నారని కాబట్టి విద్యార్థులకు సెల్ ఫోన్ లను దూరంగా ఉంచాలని వారు తల్లిదండ్రులకు హితవుపలికారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ ట్రాస్మా ప్రతినిధులు త్రివేణి హరి, ప్రకాష్ రెడ్డి, పగడాల ఉపేందర్ రెడ్డి, రామసాని శ్రీనివాస నాయుడు, ఖమ్మంపాటి భిక్షపతి, గాలి రమేష్, మారం లింగారెడ్డి, వెంపటి అజయ్ కుమార్, తీగల ఉపేందర్ రావు, నరసింహారావు, సోమరాజు, బాలకృష్ణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ముదోల్ మురిసింది ముక్కంటి ప్రియురాలికి మూరుపెంగా వరలక్ష్మి వ్రతం



ప్రజాస్ఫూర్తి, భైంసా: శ్రావణ మాసం అనగానే పండుగలు, నోముల సందడి ఇంటా బయటా పలకరిస్తుంది. అందులోనూ 'శ్రావణ శుక్రవారం' వచ్చిందంటే మహిళలకు పండుగే పండుగ. మరి, ముథోల్ గడ్డపై అమ్మవారి నోము ఎంతటి వేడుకగా సాగిందో తెలుసా?ముథోల్ మండల కేంద్రంలోని తహసీల్ రోడ్, కోలి గల్లీలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రీ ప్రైమరీ పాఠశాలలో శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతం అంగరంగ వైభవంగా కనులపండువగా సాగింది. వేద పండితులు ప్రకాష్ శాస్త్రి, ప్రణిత్ శాస్త్రిలు మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.వక్తలు కోడొల్ల రమా, బింద్రే మహానందలు వరలక్ష్మి వ్రత ప్రాశస్త్యాన్ని, వైభవాన్ని సభికులకు వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆకట్టుకునే సాంస్కృతిక నృత్యాలు ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి. తానూర్ యోగేష్, కుమ్మరి సురేష్ దంపతులు ప్రత్యేక పూజల్లో సతీసమేతంగా పాల్గొని దైవ కృపను పొందారు. సుమారు 50 మంది మహిళలు భక్తిశ్రద్ధలతో వ్రతమాచరించి, వాయనాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఆచార్యులు, పాఠశాల సమితి సభ్యులు, ప్రబంధకారిణి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రిన్సిపల్ రూపా రెడ్డి హత్యను నిరసిస్తూ జనగామలో టీఆర్ఎస్ఎంఏ ర్యాలీ




జనగామ, (ప్రజాస్ఫూర్తి): నల్గొండ జిల్లా మల్లేపల్లి నాగార్జున హైస్కూల్ ప్రిన్సిపల్, కరస్పాండెంట్ రూపా రెడ్డి దారుణ హత్యను నిరసిస్తూ శుక్రవారం జనగామలో టీఆర్ఎస్ఎంఏ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. నెహ్రూ పార్క్ నుంచి చౌరస్తా వరకు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యా సంస్థల అధినేతలకు న్యాయం, భద్రత, గౌరవం కల్పించాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ఎంఏ జిల్లా అధ్యక్షుడు పప్పు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివే విద్యార్థులే ప్రిన్సిపల్‌ను పొడిచి చంపడం అత్యంత దారుణమన్నారు. ఈ ఘటనను ప్రైవేట్ పాఠశాలల తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయి

* **డాక్టర్ శ్రీవాత్సవ్**

ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: మెదక్ ప్రెస్ క్లబ్ లో యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ శశి శ్రీవాత్సవ్ గుండె సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక జీవనశైలి, మానసిక ఒత్తిడి, శారీరక శ్రమ తగ్గిపోవడం వంటి కారణాలతో గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ శశి శ్రీవాత్సవ్ తెలిపారు. గతంలో సాధారణంగా 60 ఏళ్ల తర్వాత కనిపించే గుండె సమస్యలు ప్రస్తుతం 30 ఏళ్ల వయసు నుంచే కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. గుండె ఆరోగ్యంపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఒకే చోట ఎక్కువసేపు కూర్చోవడం, నడక లేకపోవడం, అధిక ఉప్పు



తీసుకోవడం, మానసిక ఒత్తిడి, బీపీ, షుగర్‌ను నియంత్రించుకోకపోవడం, తగినంత నిద్ర లేకపోవడం వంటి అంశాలు గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. రోజువారీ ఆహారంలో ఉప్పు పరిమాణాన్ని నియంత్రించుకోవాలని, అధికంగా మటన్ తీసుకోవడం తగ్గించి చేపలు, గుడ్లు, చికెన్ వంటి ఆహారాలను మితంగా తీసుకోవడం మంచిదని సూచించారు. రోజుకు తగినంత నిద్ర పొందడంతో పాటు, క్రమం తప్పకుండా నడక, శారీరక వ్యాయామం చేయాలని చెప్పారు. గుండెకు సంబంధించిన సమస్యలను ముందుగానే గుర్తించేందుకు అవసరాన్ని బట్టి వైద్యుల సూచన మేరకు సీటీ స్కాన్ వంటి ఆధునిక పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పుట్టుకతో గుండెలో ఏర్పడిన కొన్ని రకాల రంధ్రాలను కూడా ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానంతో ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం లేకుండా చికిత్స చేసే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ప్రజలకు గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ శశి శ్రీవాత్సవ్ తెలిపారు. వ్యాయామాన్ని ప్రారంభించే ముందు, ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు లేదా ప్రమాద కారకాలు ఉన్నవారు వైద్యుల సలహా తీసుకోవాలని సూచించారు.

## తిర్యాణిలో ఐటీడీఏ పీఓ సుడిగాలి పర్యటన

* **ఆశ్రమ పాఠశాల పునఃస్థాపనకు నివేదిక ఇవ్వాలి.. మౌలిక వసతుల కల్పనపై దృష్టి**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజాస్ఫూర్తి: సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్టు అధికారి మంద మకరందు శుక్రవారం తిర్యాణి మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

* **దంతన్‌పల్లిలో ఆశ్రమ పాఠశాల పునఃస్థాపనకు డిమాండ్**

దంతన్‌పల్లి గ్రామాన్ని సందర్శించిన పీఓకు స్థానికులు గతంలో ముంపునకు గురైన ఆశ్రమ పాఠశాలను తిరిగి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన పీఓ పాఠశాల పునఃస్థాపనకు సంబంధించిన సమగ్ర నివేదికను వెంటనే సమర్పించాలని సంబంధిత డీడీని ఆదేశించారు. పాఠశాలను పునఃస్థాపించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

* **పంగడి మాదనలో పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలని వినతి**

అనంతరం పంగడి మాదన గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో పీఓ పాల్గొన్నారు. తిర్యాణి మండలంలోని



మారుమూల గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పంగడి మాదనలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఏర్పాటు చేయాలని పలువురు సర్పంచులు కోరారు. గోవెన, మార్కెగూడ తదితర గ్రామాలకు కనెక్టివిటీ రోడ్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. దీనిపై పీఓ స్పందిస్తూ మారుమూల గిరిజన ప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని చర్యలు చేపడతామని తెలిపారు.

* **విద్యార్థుల సామర్థ్యాలపై ప్రత్యేక దృష్టి**

పంగడి మాదన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన పీఓ పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులపై ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు.

* **చింతల మాదార జలపాతం వద్ద సమస్యలపై ఆరా**

అనంతరం చింతల మాదార జలపాతాన్ని పీఓ సందర్శించారు. జలపాతం పరిసర ప్రాంతాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ రాధాబాయి, స్థానిక గిరిజనులతో మాట్లాడి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో డీడీ జాదవ్ అంబాజీ, ఏసీఎంఓ ఉద్ధవ్, ఎంపీడీఓ, తహసీల్దార్, సర్పంచ్ రాధాబాయి, సంబంధిత అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో పంచాయతీ కార్యదర్శి

* **13వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం**

ప్రజాస్ఫూర్తి ,జన్నారం:నూతన ఇంటి నిర్మాణ అనుమతి కోసం రూపాయలు 13000 లంచం తీసుకుంటున్న పంచాయతీ కార్యదర్శి ఏసీబీ అధికారుకు పట్టుబడ్డారు.జన్నారం మండలం లింగయ్య పల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి అదే గ్రామానికి చెందిన తిరుపతి అనే వ్యక్తి నూతన ఇంటి నిర్మాణ అనుమతి కోసం పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా, అనుమతి ఇవ్వాలంటే రూపాయలు 15 వేలు



లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. చివరకు 13వేలకు బేరం కుదరడంతో, శుక్రవారం రోజున నగదు తీసుకొని పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి వద్దకు వెళ్లగా,నగదు రూపకంగా వద్దని ఫోన్ పే రూపకంగా తన స్నేహితుల ఖాతా కు బదిలీ చేయాలని కండీషన్ పెట్టడంతో బాధితుడు తిరుపతి ఏసీబీని ఆశ్రయించాడు.ఈ క్రమంలో ఏసీబీ డిఎస్పి మధు ఆధ్వర్యంలో అధికారులు పక్కా ప్రణాళికతో దాడి చేశారు. రూపాయలు 13 వేలు నగదు బదిలీ అయిన అనంతరం లింగయ్య పల్లి పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి అధికారులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఏసీబీ డిఎస్పి మధు మాట్లాడుతూ ఎవరైనా అధికారులు లంచం అడిగితే తమకు సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## బీజేపీ కార్యాలయంపై దాడి ఘటనను ఖండించిన జిల్లా అధ్యక్షులు చల్ల శ్రీలతరెడ్డి



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి:హుజూర్ నగర్ నియోజకవర్గం, గరిడేపల్లి మండలం, రాయినిగూడెం గ్రామంలో బీజేపీ కార్యాలయం వద్ద పార్టీ జెండా దిమ్మను పక్కకు జరిపి, జెండా రాడ్డును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించి, గ్రామంలో కట్టిన పార్టీ జెండాలను తొలగించిన ఘటనను బీజేపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి తీవ్రంగా ఖండించారు.ఇట్టి ఘటన సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఆమె, పార్టీ నాయకులు, కార్యకర్తలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత ఎస్సైని కలిసి ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, సీసీ కెమెరా ఫుటేజీతో పాటు ఇతర ఆధారాలను పరిశీలించి బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల బిక్షమయ్య, గరిడేపల్లి మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు చిత్తలూరు సోమయ్య, జెనెగల శ్రీనివాస్ , కాంపాటి రాజు మండల ప్రధాన కార్యదర్శి 10 వ వార్డు మెంబర్, ఉపాధ్యక్షులు నర్సింగ్ నాగ సైదులు, ఉపాధ్యక్షులు మేకపోతుల వీర ప్రసాదు, ఉపాధ్యక్షులు, కుక్కడపు లక్ష్మయ్య , బంటు అంజి , కోల గోపి, పి డమర్తి అశోక్ కుమార్,తదితరులు పాల్గొన్నారు...

## సెప్టెంబర్ 7 నుంచి జి.డి.ఎస్ ఉద్యోగుల నిరవధిక నిరాహార దీక్ష



జనగామ, ప్రజాస్ఫూర్తి : తెలంగాణ సర్కిల్‌లో గ్రామీణ డాక్ సేవకుల పై వేధింపులు, అక్రమ తొలగింపులు, అసంబద్ధమైన లక్ష్యాల ఒత్తిడిని నిరసి స్తూ సెప్టెంబర్ 7 నుంచి హైదరాబాద్ సిపిఎంజి కార్యాలయం ఎదుట నిరవ ధిక నిరాహార దీక్షతో పాటు రాష్ట్రవ్యాప్త సహాయ నిరాకరణ ఉద్యమం చేపట్ట నున్నట్లు భారతీయ గ్రామీణ డాక్ కర్మ చారి సంఘం ప్రకటించింది. సమస్యల ను గత రెండేళ్లుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని సం ఘం సర్కిల్ కార్యదర్శి ఎస్. వినయ్ సుధీర్, అధ్యక్షుడు జె.కిషన్ తెలిపారు. అక్రమ తొలగింపులను రద్దు చేసి ఉద్యో గులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, జి.డి.ఎస్ లపై అనవసరమైన టార్గెట్ల ఒత్తిడిని, కార్యాలయ సమయం తర్వా త జరిగే మేళాలు, సమావేశాలను నిలి పివేయాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో డెలివరీకి డి+1లేదా డి+2 విధానం అమలు చేయాలని, 20 23 నుంచి పెండింగ్‌లో ఉన్న సబట్యూ ట్ ల అలవెన్సులు, వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. తమ డి మాండ్లను పరిష్కరించకపోతే సెప్టెంబర్ 7 నుంచి ఆందోళనను ఉధృతం చేస్తా మని సంఘం నాయకులు హెచ్చరించా రు.

## మానవత్వం చాటుకున్న పీ సీ ఆర్ ఫౌండేషన్



ప్రజాస్ఫూర్తి ,జన్నారం: జన్నారం మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న వ్యక్తికి పీ సీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుండు గీయించి, స్నానం పోసి, కొత్త దుస్తులు అందజేసి, భోజనం పెట్టి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు ముదుగు ప్రవీణ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం,నిరాదరణకు గురవుతున్న వారికి అండగా నిలవడం,సేవా కార్యక్రమాలు చేయడమే పీ సీ ఆర్ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు ఇంకా ఎవరైనా సహాయం అవసరం ఉన్న వారు తమను సంప్రదించాలని తమకు తోచిన సహాయం చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మున్వర్ అలీ ఖాన్,నోముల రాజకుమార్, దేవయ్య, కొత్త శ్రీనివాస్, వుత్తూరు శ్రీనివాస్, బెడద గోపాల్ ,సాయి, గోలి చందు తదితరులు పాల్గొన్నారు.

# పూలాజీ బాబా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

* **జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి: జైనూర్ మండలం పట్నాపూర్‌లో ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ పూలాజీ బాబా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి వివిధ శాఖల అధికారులు, ఉత్సవ నిర్వహణ కమిటీ ప్రతినిధులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్నాపూర్‌లోని పూలాజీ బాబా సంస్థానంలో జరిగే జయంతి ఉత్సవాలకు తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి



పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం పట్నాపూర్‌కు వెళ్లే రహదారి మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఆసిఫాబాద్, ఉట్నూర్ డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడిపించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ఉత్సవాలు జరిగే మూడు రోజుల పాటు నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుధ్య నిర్వహణ, మిషన్ భగీరథ తాగునీటి సరఫరా, వైద్య శిబిరాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ నెల 30న భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా అదనపు ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్సవాల్లో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు, నిర్వహణ కమిటీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.అనంతరం పూలాజీ బాబా జయంతి ఉత్సవాల గోడపత్రికలను ఎమ్మెల్యే కోవ లక్ష్మి, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ ఆవిష్కరించారు. ఉత్సవ నిర్వహణ కమిటీ ప్రతినిధులు అధికారులకు, ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి అంబాజీ, డీఎస్పీ అశోక్, విద్యుత్ ఎస్ఈ ఉత్తమ్, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు ఇంగ్లే కేశవ్, నారాయణ, కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్ల్యూ జే ఐ డోర్నకల్ మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : డోర్నకల్ వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూ జే ఐ) నాయకులు పిలుపునిచ్చారు.డోర్నకల్ మండల నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గార్ల మండలంలోని మర్రిగూడెం గ్రామంలోని శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిర్వహించిన డబ్ల్యూ జే ఐ సమావేశానికి జిల్లా అడహాక్ కన్వీనర్ హనుమండ్ల రామకృష్ణారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి అంబాల కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.డోర్నకల్ మండలం నూతన అధ్యక్షుడిగా మారబోయిన నవీన్‌కుమార్ (శ్రీనాథ్) ఉపాధ్యక్షుడిగా భయ్యా నాగరాజు,ప్రధాన కార్యదర్శిగా మంద ప్రకాష్,కోశాధికారిగా అజ్మీర సక్రం,సహాయ కార్యదర్శిగా భూక్య యువరాజు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా పిట్టల సర్వేష్, నలమాస మహేష్,కొలిపాక విజయ్,కొప్పుల సత్యనారాయణ,గౌని యాకయ్య,కృష్ణలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ధారావత్ నరేష్ లక్ష్మీనారాయణ వ్యాస్, లాకన్,సన్మానించి అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం నూతన కమిటీ ఐక్యంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ హనుమాండ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు,హెల్త్ కార్డులు,వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి రాచగొల్ల సత్యనారాయణ,బండ రాజకుమార్,తక్కలపల్లి శ్రీనివాస్,కొండి సాయికిరణ్, శివరామకృష్ణ,హెచ్. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# 2ఏ భూముల వివరాలు బహిర్గతం చేయాలి



జనగామ, ప్రజాస్ఫూర్తి : 22ఏ నిషేధిత భూముల జాబితా వివరాలను గ్రామం, మండలం, సర్వే నంబర్ల వారీగా బహిర్గ తం చేయాలని కోరుతూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం సమర్పిం చారు. ఈ సందర్భంగా సౌడ రమేష్ మాట్లాడుతూ 22ఏ జాబితాలో తప్పు గా భూములు చేర్చడంవల్ల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి, రైతులు భూములు విక్ర యించుకోలేక, బ్యాంకు రుణాలు పొం దలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో జరిగిన చేర్పులు, తొలగింపులపై సమగ్ర ఆడిట్ నిర్వహిం చి, బాధితుల సమస్యలను ప్రత్యేక గ్రీ వెన్స్ ద్వారా నిర్ణీత కాలంలో పరిష్కరిం చాలని కోరారు. 22ఏ భూముల వ్యవ హారంలో జరిగిన తప్పిదాలకు నైతిక బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# కబ్జా కు గురైన చెరువును కాపాడాలని వినతి

* **చెరువులో మోటార్లు తొలగించాలని ధర్నా**




ప్రజాస్ఫూర్తి ,జన్నారం: జన్నారం మండలంలోని రేండ్ల గూడ గ్రామంలోని కబ్జా కు గురైన అల్లం చెరువును కాపాడాలని,కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన కొందరు శుక్రవారం రోజున తహశీల్దార్ బక్కయ్య కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఇరిగేషన్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామంలో ఉన్న 160,161 సర్వే నెంబర్ లో ఉన్న దాదాపు 24 ఎకరాల అల్లం వారి కుంట ను కబ్జా చేశారని, కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని కబ్జాకు గురైన చెరువును కాపాడాలని డిమాండ్ చేశారు. అలాగే కబ్జా చేసిన చెరువులో ఉన్న మోటార్లను తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సముద్రాల శంకర్,దాసరి తిరుపతి,మధు,సుధాకర్,దస్త గిరి,తదితరులు పాల్గొన్నారు.

# గానుగుపహాడ్ లో బెల్ట్ షాపులు పై నిషేధం




ప్రజాస్ఫూర్తి, జనగామ : మండలం లోని గానుగుపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలో బెల్ట్ షాపులు, అక్రమ మద్యం విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలని గ్రామసభలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థులు ఏకగ్రీవం గా నిర్ణయించారు. గ్రామాన్ని మద్యం రహిత గ్రామంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజల ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం , యువత భవిష్యత్తును కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.మద్యం వల్ల కలిగే అనర్థాలను నివారిం చి గ్రామంలో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రజలంతా సహకరిం చాలని గ్రామసభలో పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం గ్రామస్థుల ఐక్య నిర్ణయం బలమైన ముందడుగుగా పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టాలనే

# సోను యాదవ్ ఆకాంక్ష నెరవేరాలి

* **మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్**

కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాలని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టాలనే సోను యాదవ్ ఆకాంక్ష నెరవేరాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన సోను యాదవ్ చేపట్టిన సాహసోపేత సైకిల్ యాత్ర శుక్రవారం కుత్బుల్లాపూర్ నుంచి ప్రారంభమైంది. కుత్బుల్లాపూర్ నుంచి ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు సుమారు మూడు నెలల పాటు కొనసాగనున్న ఈ యాత్రను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, దేశ



భవిష్యత్తుపై తన రాజకీయ ఆకాంక్షను వ్యక్తం చేస్తూ ఇంత సుదీర్ఘమైన సైకిల్ యాత్రకు శ్రీకారం చుట్టిన సోను యాదవ్‌ను అభినందించారు. ఎలాంటి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్నా పట్టుదలతో యాత్రను కొనసాగిస్తున్న ఆయన సంకల్పం అభినందనీయమని అన్నారు.ప్రజల సమస్యలు, దేశ రాజకీయాలపై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగే ఇలాంటి ప్రజా యాత్రలు ప్రజాస్వామ్య చైతన్యానికి దోహదపడతాయని పేర్కొన్నారు. సైకిల్ యాత్ర నిర్వాహకులు సోను యాదవ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నుంచి ప్రారంభమైన తన యాత్ర తెలంగాణ, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాల మీదుగా కొనసాగి చివరకు ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ముగుస్తుందని తెలిపారు. దాదాపు మూడు నెలల పాటు వేలాది కిలోమీటర్ల మేర సైకిల్‌పై ప్రయాణిస్తూ ప్రజలను కలుసుకుని తన ఆకాంక్షను తెలియజేస్తానని చెప్పారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలనే తన సంకల్పాన్ని ఢిల్లీ వరకు తీసుకెళ్లడమే యాత్ర ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని సోను యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సైకిల్ యాత్ర విజయవంతంగా పూర్తిచేసి ఢిల్లీకి చేరుకోవాలని నాయకులు ఆకాంక్షిస్తూ ఆయనకు తమ మద్దతు ప్రకటించారు.

# మౌలిక వసతుల కల్పనతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

* **బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**

జగద్గిరిగుట్ట,ప్రజాస్ఫూర్తి: మౌలిక వసతుల కల్పనతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. రంగారెడ్డి నగర్ డివిజన్ లోని ఇందిరా గాంధీ నగర్ లో సుమారు రూ.48.00 లక్షలతో, గురుమూర్తి నగర్ లో రూ.29.00 లక్షలతో, గిరి నగర్ లో రూ.90.00 లక్షలతో, రంగారెడ్డి నగర్ లో రూ.60.00 లక్షలతో, పంచశీల కాలనీలో రూ.22.70 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని శంకుస్థాపన చేశారు.అనంతరం కాలనీలో పాదయాత్ర నిర్వహించి ప్రజలకు అందుతున్న మౌళిక వసతులను తెలుసుకున్నారు.ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణం, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ స్తంభాల మార్పు, త్రాగునీటి సరఫరా పెంపు, కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో పాటు కాలనీల భద్రతకై సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో చింతల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ స్పందన, ఏసీపీ గిరి ప్రసాద్, సీఐ శ్రీనివాస్ రావు, వాటర్ వర్క్స్ డీజీఎం వికాస్, ఏఈ అభిరామ్, మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, స్థానిక నాయకులు ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, ఎర్వ సాయికిరణ్ (బంటి), గౌసుద్దీన్, ఇబ్రహీం, సురేష్ గౌడ్, సంపత్, సాయి నేత, ఆంజనేయులు, నాగార్జున, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన కలెక్టర్ కుమార్ దీపక్

* **కిష్టాపూర్ పాఠశాలకు 100 డ్యూయల్ డెస్క్ బెంచీలు మంజూరు**

ప్రజాస్ఫూర్తి ,జన్నారం : మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం జన్నారం మండలంలో పర్యటించారు. మండలంలోని కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యాబోధన ఇతర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం



అందించాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం 100 డ్యూయల్ డెస్క్ బెంచీలను మంజూరు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఓ.పి. రిజిస్టర్, వార్డు, మందుల లభ్యత, వైద్య సేవలను పరిశీలించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో, ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న ప్రసవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ల హాజరు, అందుబాటులో ఉన్న వైద్య సేవలపై వివరాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండల తహసిల్దార్ తో మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నో మ్యాపింగ్, అనుమలిస్ వారికి నిబంధనల ప్రకారం నోటీసుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలు, ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బక్కయ్య,ఎంపీడీఓ ఉమర్ షరీఫ్,గిర్దావర్ వెంకటేశం,డాక్టర్ ఉమాశ్రీ,కిష్టాపూర్ సర్పంచ్ వాసాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు కేసు నమోదు

వలిగొండ, ప్రజాస్ఫూర్తి: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు వలిగొండ పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు ఇసుక రవాణాను అరికట్టేందుకు నిర్వహిస్తున్న తనిఖీలలో భాగంగాఇసుకరా వాన చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నారు ఈ మేరకు వలిగొండ ఎస్సై ఏ శ్రీకాంత్ రెడ్డి కేసు నమోదు చేశారు అలాగే అక్రమ రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్ డ్రైవర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు

# సర్ ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేయాలి

* **జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ఆదిలాబాద్ , ప్రజాస్ఫూర్తి: ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అనర్హులు, మృతులు, డూప్లికేట్, చిరునామా మారిన ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి సరిచేయాలని సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారం 6 దరఖాస్తులు, డిక్లరేషన్ ఫారాలు, ధ్రువపత్రాల సమర్పణ, ఓటర్ల పరిశీలన, నోమ్యాపింగ్, వివిధ అనామలీస్ తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కుకు దూరం కాకుండా చూడటమే సర్ ప్రక్రియ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. అదే సమయంలో ఓటర్ల జాబితా స్వచ్ఛంగా, ఖచ్చితంగా, విశ్వసనీయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రచురించిన అనంతరం అర్హత కలిగిన కొత్త ఓటర్లు ఫారం 6 ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఫారం 6తో పాటు నిబంధనల ప్రకారం అవసరమైన డిక్లరేషన్ ఫారం, సంబంధిత ధ్రువపత్రాలను జత చేయాలని సూచించారు. జిల్లాలో ఎస్సై జాబితాలో ఉన్న ఓటర్ల పరిశీలన ప్రక్రియ 95 నుంచి 98 శాతం వరకు పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో తప్పుగా మ్యాపింగ్ అయిన ఓటర్ల వివరాలను గుర్తించి, నిబంధనల ప్రకారం అవసరమైన సవరణలు చేపడతామని చెప్పారు.గతంలో ఎస్సై జాబితాలో పొరపాటున పేరు తొలగించబడినా, డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో పేరు కనిపించకపోయినా అర్హత కలిగిన వారు మళ్లీ ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకుని తమ పేరును నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఓటర్ల జాబితాలోని తప్పులు, నోమ్యాపింగ్, అనుమానాస్పద వివరాలు, ఇతర అనామలీస్‌ను గుర్తించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఏ లు క్షేత్రస్థాయిలో అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు.క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న బిఎల్ఓ లు ఓటర్లకు సర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. నోటీసులు అందజేసే సమయంలో వాటి ఉద్దేశ్యం, తదుపరి చేపట్టాల్సిన ప్రక్రియ, అవసరమైన ధ్రువపత్రాల వివరాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు.ఫారం 6, డిక్లరేషన్ ఫారాల స్వీకరణ ప్రక్రియ ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 16 వరకు కొనసాగుతుందని తెలిపారు. నోటీసులు, రీహియరింగ్, క్లెయిమ్స్‌కు సంబంధించిన ప్రక్రియ సెప్టెంబర్ 20 వరకు కొనసాగుతుందని వివరించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించడంతో పాటు, ఓటర్ల జాబితా స్వచ్ఛంగా, ఖచ్చితంగా, విశ్వసనీయంగా ఉండేలా సమిష్టిగా కృషి చేయాలని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఎలు, బీఎల్ఓలు అందించే సహకారం సర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో ఎంతో కీలకం అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో డి. ఆర్. వో స్రవంతి, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలందప్రియ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బాలూరి గోవర్ధన్ రెడ్డి, నగేష్, గౌలి సంజీవ్ కుమార్, మోహన్, వెంకటస్వామి, ప్రశాంత్, లక్ష్మి, ఎండి అఫ్రీద్, ఎండి శుభన్ అలీ, వినోద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కాశీ తీర్థయాత్రలు ముగించుకుని వచ్చిన భక్తులకు ఘన స్వాగతం



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం :చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీ గ్రామానికి చెందిన పలు కుటుంబ సమేతంగా గత పది రోజులు క్రితం కాశి తదితర తీర్థ యాత్రలకు బయలుదేరి యాత్రలను ముగించుకొని నేడు వారి గ్రామం విద్యానగర్ కాలనీ కి రావడంతో గ్రామ ప్రజలు కలిసికట్టుగా వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారికి అంతరాయం లేకుండా క్షేమంగా ఇంటికి తీసుకువచ్చిన బస్సు ఓనర్స్ దంపతులతో పాటు వారి సిబ్బందికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి మురళి దంపతులు , భాగం మహేశ్వరరావు దంపతులు , భాగం మాధవరావు , వాసిరెడ్డి ప్రసాద్ దంపతుల తోపాటు సీనియర్ వార్డ్ మెంబర్ వాడపల్లి జకరయ్య , రామారావు , సల్ల వేణు , పంచాయతీ గుమస్తా రామకృష్ణ , బిల్ కలెక్టర్ అమర్ నాథ్, సురేష్ , శానిటేషన్ సూపర్వైజర్ దుర్గాప్రసాద్ పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నూతన చేయూత పింఛన్ల కొరకు లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలి

* మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: చేయూత పింఛన్ల దరఖాస్తుల పరిష్కారం కోసం కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు, అలాగే ఈనెల 26వ తేదీన దివ్యాంగుల కొరకు ప్రత్యేక యు డి ఐ డి శిబిరం నిర్వహిస్తున్నట్లు చేయూత పింఛన్ల దరఖాస్తులు మండల మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేయూత పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ పై జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ కొత్త చేయూత పింఛన్లు దరఖాస్తులు మండల మరియు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని , తెలిపారు. దరఖాస్తుల స్వీకరణలో ఏమైనా సమస్యలు ఉత్పన్నమైన ఎడల వెంటనే దరఖాస్తుదారులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలన్నారు.8008556112 చేయూత పెన్షన్లు హెల్ప్ డెస్క్ నెంబర్ ను సంప్రదించాలన్నారు. ఇంకా ఎవరైనా దివ్యాంగులు యూ డి ఐ డి ధ్రువీకరణ పత్రం లేనియెడల వారు తక్షణమే మీసేవ సెంటర్లో దరఖాస్తు చేసుకున్న ఎడల ఆగస్టు 26వ తేదీన మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో GGH లో ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇంకా మిగిలి ఉన్న వారు మీసేవ సెంటర్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.పింఛన్ల కొరకు దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఏదైనా ధృవీకరణ పత్రం లేనియెడల వెంటనే సంబంధిత అధికారుల దగ్గరకు వెళ్లి తక్షణమే తీసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ధ్రువీకరణ పత్రాలు తీసుకునేటప్పుడు ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే కలెక్టరేట్లో ఉన్న హెల్ప్ డెస్క్ సహాయకారిణిగా పనిచేస్తుందని,సమస్య ఉన్నట్లయితేవెంటనే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలన్నారు. అర్హులైన వారు చేయూత పింఛన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని వీరికి ప్రభుత్వ యంత్రాంగం సహాయకారిణిగా పని చేస్తుందన్నారు. లబ్ధిదారుల చేసుకున్న దరఖాస్తులను సకాలంలో తీసుకొని వెంటనే ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సంబంధిత ఎంపీడీఓ లను కలెక్టర్ ఆదేశించారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లా

* కేసముద్రం మండల అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లాలో కేసముద్రం, నెల్లికుదురు,ఇనుగుర్తి మండలాలో నూతన అధ్యక్షులుగా ఎన్నికైన చిలువేరు సమ్మయ్య గౌడ్,ఎదళ్ల యాదవరెడ్డి,బైరు అశోక్ గౌడ్ లు రాజ్యసభ సభ్యులు ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా వేం మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేసి మానుకోట గడ్డను కాంగ్రెస్ అడ్డగా మార్చాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానుకోట జిల్లాకు వందల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి కనీ విని ఎరుగని రీతిలో అభివృద్ధి పరుస్తున్నారని తెలిపారు. వాటిని ప్రజలకు వివరించాలని సంక్షేమ పథకాలను తెలియపరచాలన్నారు. అలాగే నియోజకవర్గంలోని ఎమ్మెల్యే,ఎంపీ, భూక్య ఉమా, భరత్ చందర్ రెడ్డి ల సలహాలు సూచనలు తీసుకుంటూ ముందుకు నడవాలన్నారు. అనంతరం నూతన మండల అధ్యక్షులు కేసముద్రం మండల అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ను, ఇనుగుర్తి మండల అధ్యక్షులు బైరు అశోక గౌడ్, నెల్లికుదురు మండల అధ్యక్షుడు ఏదళ్ల యాదవరెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన అధ్యక్షులు వేం నరేందర్ రెడ్డిని సన్మానించారు.చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్తానని చిలువేరు సమ్మె గౌడ్ తెలిపారు. తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా బాధ్యతలను అప్పగించినందుకు ఎంపీ వేం నరేందర్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్ కు, స్థానిక ఎంపీ బలరాం నాయక్ కు ఎమ్మెల్యే మురళి నాయక్ కు, జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉమా కు, భరత్ చందర్ రెడ్డి కి,చైర్మన్ గంట సంజీవరెడ్డికి,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి తన పై బాధ్యతను మరింత పెంచిందని ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, తనకు అప్పగించిన బాధ్యత లక్ష్యంగా పని చేస్తానని ఈ సందర్భంగా చిలువేరు సమ్మయ్య గౌడ్ తెలిపారు.

## రుద్రంపూర్‌లో బెల్ట్‌షాపులను తొలగించండి

* ఎక్సైజ్ అధికారులకు సర్పంచ్ వినతి పత్రం



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : చుంచుపల్లి మండలంలో గల రుద్రంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో పవిత్రమైన స్థలాల సమీపంలో అనధికారికంగా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపులను తక్షణమే తొలగించాలని, ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ బానోత్ కేస్లీ ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఎక్సైజ్ సీఐ జయశ్రీ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన గ్రామసభలో స్థానికులు బెల్ట్‌షాపుల నిర్వహణతో ఎదురవుతున్న ఇబ్బందులను గ్రామపంచాయతీ దృష్టికి తీసుకువచ్చినట్లు , బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి అసాంఘికంగా ప్రవర్తించే వారి వల్ల గ్రామంలో ప్రశాంత వాతావరణానికి భంగం కలుగుతుంది కావున వెంటనే బెల్ట్ షాపులను తొలగించాలని ఆమె కోరారు .

## ప్రిన్సిపాల్ రూపారెడ్డి కి నివాళి అర్పించిన ట్రపస

* పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి
* ట్రస్మా అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి :విద్యార్థుల చేతుల్లో దారుణ హత్యకు గురైన నల్గొండ జిల్లా మల్లేపల్లి నాగార్జున హైస్కూల్ ప్రిన్సిపాల్ రూపా రెడ్డి కి శుక్రవారం తెలంగాణ గుర్తింపు పొందిన ఆఫర్డబుల్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రపస) గ్రేటర్ కుత్బుల్లాపూర్ కమిటీ ఘనంగా నివాళులర్పించారు. రంగారెడ్డి నగర్ డివిజన్పరిధి రంగారెడ్డి నగర్ లోని బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాల ఆవరణంలో ఆమె చిత్రపటానికి కోవొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ట్రస్మా అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కరస్పాండెంట్ రూపారెడ్డిని హత్య చేయడం దారుణమన్నారు. ఉపాధ్యాయుల పట్ల విద్యార్థులు అనుచితంగా ప్రవర్తించడం తరచుగా అక్కడక్కడ వెలుగు చూస్తూన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల పట్ల తల్లిదండ్రులకు నియంత్రణ లేకపోవడం వాళ్లే ఇలాంటి సంఘటనలకు దారితీస్తుందని వారు వాపోయారు. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలు లాంటి వాటిపై పాఠశాల ఆవరణలో తరచుగా అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులు కూడా అంతే బాధ్యతాయుతంగా పిల్లల పట్ల వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లలు చెడు మార్గంలో వెళితే మందలించే హక్కు ఉపాధ్యాయుడికి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కానీ నేటి సమాజంలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉండడమే ఇలాంటి ఘటన చోటు చేసుకోవడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. ఉపాధ్యాయుడు ఏమాత్రం మందలించిన, దండించినా తల్లిదండ్రులు వెంటనే ఉపాధ్యాయుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన సంఘటనలు కోకొల్లలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పట్ల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, వివిధ సంఘాలు పేరుతో ఉపాధ్యాయుల పట్ల అమానుషంగా వ్యవహరించడతోనే పిల్లలకు ఉపాధ్యాయుడు అంటే గౌరవం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ఉపాధ్యాయునికి గౌరవం పెరిగినప్పుడే ఉత్తమమైన పౌరులుగా పిల్లలు ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరు ఉపాధ్యాయుల స్థాయిని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో జిల్లా నాయకులు బిర్రు ఆంజనేయులు, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, నర్సింహులు, సి హెచ్ నర్సింహా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ రూపారెడ్డికి నివాళి అర్పించిన ట్రపస

* పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి : ట్రస్మా అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి



ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్: విద్యార్థుల చేతుల్లో దారుణ హత్యకు గురైన రూపారెడ్డి కి తెలంగాణ గుర్తింపు పొందిన ఆఫర్డబుల్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రపస) గ్రేటర్ కుత్బుల్లాపూర్ కమిటీ ఘనంగా నివాళులర్పించింది. శుక్రవారం సాయంత్రం కుత్బుల్లాపూర్ రంగారెడ్డి నగర్ లోని బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాల ఆవరణలో ఆమె చిత్రపటానికి కోవొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ట్రస్మా అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ విధంగా తెగపడటం దారుణమన్నారు. ఉపాధ్యాయుల పట్ల విద్యార్థులు అనుచితంగా ప్రవర్తించడం తరచుగా అక్కడక్కడ వెలుగు చూస్తూ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల పట్ల తల్లిదండ్రులకు నియంత్రణ లేకపోవడం వాళ్లే ఇలాంటి సంఘటనలకు దారితీస్తుందని వారు వాపోయారు. గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలు లాంటి వాటిపై పాఠశాల ఆవరణలో తరచుగా అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామని, తల్లిదండ్రులు కూడా అంతే బాధ్యతాయుతంగా పిల్లల పట్ల వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లలు చెడు మార్గంలో వెళితే మందలించే హక్కు ఉపాధ్యాయుడికి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కానీ నేటి సమాజంలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉండడమే ఇలాంటి ఘటన చోటు చేసుకోవడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. ఉపాధ్యాయుడు ఏమాత్రం మందలించిన, దండించినా తల్లిదండ్రులు వెంటనే ఉపాధ్యాయుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన సంఘటనలు కోకొల్లలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పట్ల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, వివిధ సంఘాలు పేరుతో ఉపాధ్యాయుల పట్ల అమానుషంగా వ్యవహరించడతోనే పిల్లలకు ఉపాధ్యాయుడు అంటే గౌరవం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ఉపాధ్యాయునికి గౌరవం పెరిగినప్పుడే ఉత్తమమైన పౌరులుగా పిల్లలు ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా ఉండాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరు ఉపాధ్యాయుల స్థాయిని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో జిల్లా నాయకులు బిర్రు ఆంజనేయులు, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, నర్సింహులు, సి హెచ్ నర్సింహా గౌడ్, వీరన్న, మండల సంఘం నాయకులు కోలా వెంకటేష్, వినోద్ జాదవ్, దయాకర్ జనార్దన్, శ్రీశైలం, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిమినల్ కేసుల రాజీయే శాంతి స్థాపనకు మార్గం

* జిల్లా జడ్జి కె. మురళీమోహన్




మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :జిల్లాలోని వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ పడదగిన క్రిమినల్ కేసులను గుర్తించి,ఇరు పార్టీలను ఒప్పించి జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించడం ద్వారా సమాజంలో శాంతి,సామరస్యాన్ని నెలకొల్పవచ్చని మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. మురళీమోహన్ అన్నారు.శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. మురళీమోహన్, జిల్లా ఎస్పీ డా. శబరీష్ తో కలిసి జాతీయ లోక్ అదాలత్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాలోని న్యాయమూర్తులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులను గుర్తించడం, ఇరు వర్గాలతో సమన్వయం చేసి కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించడం వంటి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ఎక్సైజ్ కేసులు, సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారంపై సమీక్షించారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ వస్తుందనే ఉద్దేశంతో కేసుల పరిష్కారంలో అలసత్వం వహించకుండా,రాజీ పడదగిన కేసులను ముందుగానే గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించేలా పోలీసు,న్యాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా జడ్జి సూచించారు. ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక సంఖ్యలో కేసులు పరిష్కరించేలా జిల్లా పోలీసు శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.రాజీ పడదగిన పెట్టి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను గుర్తించి,వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలు, పోలీసు, న్యాయ వ్యవస్థల సమన్వయంతో కేసుల సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని, తద్వారా కోర్టులపై పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు త్వరిత న్యాయం అందించవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు శాలిని షాకెల్లి, స్వాతి మురారి, ఏ. కృష్ణ తేజ్, ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## రూపా రెడ్డి హత్యను ఖండిస్తూ
# ట్రస్మా ఆధ్వర్యంలో భారీ సంఘీభావ ర్యాలీ



ప్రజాస్ఫూర్తి,నల్లగొండ :కొండమల్లేపల్లి నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ రూపా రెడ్డి దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తూ, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ట్రస్మా ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో శుక్రవారం భారీ సంఘీభావ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో నల్లగొండ జిల్లాలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని రూపా రెడ్డి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని, సంఘీభావాన్ని తెలియజేశారు. వేలాది మంది పాల్గొనడంతో ర్యాలీకి భారీ స్పందన లభించింది. విద్యా సంస్థల్లో పనిచేసే ప్రతి ఒక్కరి భద్రతకు ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలలో పనిచేస్తున్న యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, సిబ్బంది భద్రతకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రూపా రెడ్డి హత్య అత్యంత బాధాకరమైన ఘటన అని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు చేపట్టాలని అన్నారు. నిందితులకు చట్టపరంగా కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయురాలిపై జరిగిన ఈ దారుణం సమాజం మొత్తాన్ని కలచివేసిందన్నారు. రూపా రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సంఘీభావ ర్యాలీలో ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు ,రాష్ట్ర నాయకులు ముక్కముల రామ్మోహన్ , ట్రస్మా నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లుబెల్లి శ్యామ్ సుందర్ రెడ్డి , నిమ్మారి రమేష్ రెడ్డి నల్లగొండ పట్టణం పరిసర ప్రాంతాలకు చెందిన వివిధ ప్రైవేట్ పాఠశాలల వ్యవహర్తలు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లు రూపారాణికి ఘనంగా నివాళిలు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:నల్గొండలోని నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ కల్లు రూపా రాణి దారుణ హత్య పట్ల తీవ్ర దిగ్భ్రాంతి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ,మహబూబాబాద్ డిస్ట్రిక్ట్ ప్రైవేట్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అధ్యక్షుడు గందు మురళి ఆధ్వర్యంలో ముత్యాలమ్మ గుడి,కోర్టు ప్రాంగణం సమీపంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, కొవ్వొత్తులు వెలిగించి,మౌనం పాటిస్తూ కల్లు రూపా రాణి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చేపూరి వెంకన్న, రాంబాబు,వినోద్, రవి,శ్యాము,రఘు, యాకన్న,శేఖర్, అక్బర్,గట్టు అశోక్, శరత్,సత్తార్, శ్రీనివాస్,సుధాకర్ తదితర యూనియన్ కమిటీ సభ్యులు,ఉపాధ్యాయులు పాల్గొని తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## ప్రీ ప్రైమరీ నియామకాలు వెంటనే చేపట్టాలి

* యు టీ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం.




ప్రజాస్ఫూర్తి, నల్లగొండ: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు జిల్లాలో నూతనంగా ప్రారంభించిన 124 ప్రీ ప్రైమరీ సెక్షన్లకు ఇన్స్ క్టర్, ఆయాలను నియమించడంలో జాప్యాన్ని నిరసిస్తూ ఆ సంఘం ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యా బోధన ప్రారంభించింది. కానీ మన జిల్లాలో ఈ విద్యా సంవత్సరం నూతనంగా ప్రారంభించిన 124 ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్ , ఆయాల నియామకం కు నోటిఫికేషన్ ఇచ్చి రెండు నెలలు గడిచినప్పటికీ నేటికీ నియామక ప్రక్రియ పూర్తి చేయకపోవడం వలన ఆయా పాఠశాలల్లో నమోదు చేసుకున్న విద్యార్థుల విద్యాబోధన తీవ్రం గా ప్రభావితం అవుతుందని, ఉన్న ఉపాధ్యాయులపై అదనపు భారం పడి ఆ పాఠశాల విద్యార్థుల విద్యా బోధనకు తీవ్ర ఆటంకం కలుగుతుందని అన్నారు. తల్లిదండ్రులకు నమ్మకం కోల్పోయి తమ పిల్లల్ని తిరిగి ప్రైవేట్ పాఠశాల వైపు వెళ్తున్నారని, దీని వలన తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడి ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సంఘ జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస చారి మాట్లాడుతూ వెంటనే తగు చర్యలు తీసుకొని నల్లగొండ జిల్లాలో 124 ప్రాథమిక పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన బోధనకు ఇన్స్ట్రక్టర్ ఆయాలను నియామక ప్రక్రియను పూర్తి చేయాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యక్ష పోరాటాలు టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కమిటీ చేపడుతుందని అన్నారు. నిరసన అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలలో మరియు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు, జిల్లా కోశాధికారి వద్య రాజు, జిల్లా కార్యదర్శులు యాట మధుసూదన్ రెడ్డి, గేర నరసింహ, మోర్తాల శ్రీనివాసరెడ్డి, మురళయ్య, నలపరాజు వెంకన్న, ఏ చిన్న వెంకన్న, కొమరాజు సైదులు, ఆడిట్ కమిటీ సభ్యులు నరసింహమూర్తి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి నర్రా సరళ, భాను ప్రకాష్, సోషల్ మీడియా కన్వీనర్ యరనాగుల సైదులు, రాగి రాకేష్, సి.హెచ్. రవీందర్, దాసరి ప్రభాకర్, పద్మ, రమణమ్మ, సూర్య కళ, సంధ్య, రమణ, నాగయ్య మరియు వివిధ మండలాల బాధ్యులు, కార్యకర్తలు, సెలక్షన్ లిస్ట్ లో మెరిట్ లో ఉన్న అభ్యర్థులు పాల్గొన్నారు.

## భూ సంబంధిత వివరాలు, సర్వే రికార్డులను క్షేత్ర స్థాయి లో పరిశీలించిన జిల్లా కలెక్టర్



భువనగిరి, ప్రజాస్ఫూర్తి : యాదగిరిగుట్ట మండలం వంగపల్లి భూ సంబంధిత వివరాలు, సర్వే రికార్డులు మరియు క్షేత్ర పరిస్థితులను శుక్రవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు.గ్రామంలోని ఆయా సర్వే నంబర్లకు సంబంధించిన భూ వివరాలు, సరిహద్దులు మరియు రికార్డులను పరిశీలించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి, భూ సంబంధిత సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ పరిశీలనలో ఏడీ సర్వే సుజాత తహసీల్దార్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి: కలెక్టర్



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:పాల్వంచలో నిర్మిస్తున్న కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తిచేసేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్య కళాశాల నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించిన కలెక్టర్, కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న అంతర్గత రహదారులు, లైబ్రరీ, తరగతి గదులు, ల్యాబొరేటరీలు, విద్యార్థుల వసతి తదితర మౌలిక సదుపాయాలపై అధికారులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. వైద్య కళాశాలలో ప్రతి సంవత్సరం 150 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉంటాయని, ప్రస్తుతం నర్సింగ్ కళాశాలలో బోధన కొనసాగుతున్నట్లు కలెక్టర్‌కు అధికారులు తెలిపారు. ఈ పరిశీలనలో సంబంధిత వైద్య, ఇంజినీరింగ్, నిర్మాణ శాఖల అధికారులు, నర్సింగ్ కళాశాల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

*** భూసేకరణ ప్రక్రియలో రైతులతో సమన్వయం చేసుకోవాలి: కలెక్టర్**

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, భూ సర్వే పనులను వేగవంతం చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమచంద్రపురం, కారుకొండ రెవెన్యూ గ్రామాల పరిధిలో జరుగుతున్న భూ సర్వే పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, భూముల వివరాలు, సర్వే పురోగతి, డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణానికి సంబంధించిన అలైన్‌మెంట్ తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. హేమచంద్రపురం, కారుకొండ గ్రామాల పరిధిలో సుమారు 191.25 ఎకరాల భూమిని సర్వే చేయాల్సి ఉండగా, సుమారు 7.50 కిలోమీటర్ల మేర డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. భూ సర్వే పనులను ప్రతిరోజూ ఉదయం 8 గంటలకే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. భూ సర్వే ప్రక్రియకు సహకరించాలని, అధికారులు నిర్వహించే సర్వే సమయంలో అవసరమైన సమాచారం అందించాలని రైతులను కోరారు. కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీవో మధు, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ శిరీష, సర్వే అధికారులు, ఇరిగేషన్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ చౌరస్తాలో పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్



జనగామ, ప్రజాస్ఫూర్తి : పట్టణం లోని ఆర్టీసీ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచే యకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిగ్న ల్ వ్యవస్థ నిలిచిపోవడంతో వాహనా లు అస్తవ్యస్తంగా రాకపోకలు సాగిస్తూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే కూడలిలో సిగ్నల్స్ పనిచేయకపోవడంతో ప్రమాదాల ము ప్పు పొంచి ఉందని వాహన దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధి త అధికారులు వెంటనే స్పందించి ట్రాఫి క్ సిగ్నల్స్‌ను పునరుద్ధరించి, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## చుంచుపల్లి మండలంలో ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజలు



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం : శ్రావణ మాసం రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మండల వ్యాప్తంగా వరలక్ష్మీ వ్రత పూజలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునే మహిళలు తలంటు స్నానాలు ఆచరించి, ఇండ్లను శుభ్రం చేసుకుని వరలక్ష్మీ వ్రతానికి అవసరమైన పూజా సామగ్రిని సిద్ధం చేసుకున్నారు.అనంతరం వరలక్ష్మీ దేవిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు, వ్రత కార్యక్రమాలను నిర్వహించారు. పసుపు, కుంకుమ, పూలు, పండ్లు , వక్కలు తదితర పూజా సామగ్రితో అమ్మవారిని అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. వ్రతం సందర్భంగా మహిళలు కుటుంబ సభ్యుల ఆరోగ్యం, సుఖశాంతులు, సౌభాగ్యం, ఐశ్వర్యం కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం ముత్తైదువులకు వాయినాలను అందజేశారు .

## ఇందిరమ్మ కమిటీలు రద్దు చేయాలి..!

*** టీడబ్ల్యుయంఎఫ్ జిల్లా ఇంచార్జీ గుండా ఉపేందర్ రెడ్డి**



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల పాలిట శాపంగా మారిన తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన జీఓ నంబర్ 33ను తక్షణమే రద్దు చేయాలని జిల్లా బాధ్యులు గుండా ఉపేందర్ రెడ్డి కోరారు. దానిలో భాగంగా శుక్రవారం కూసుమంచి మండల టీడబ్ల్యుయంఎఫ్ ఇంచార్జీ కర్ల రామారావు ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని కలసి జీఓ నంబర్ 33 వలన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు ఇందిరమ్మ ఇళ్ల కమిటీలో భాగస్వామ్యం లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అదేవిధంగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంలో న్యాయం చేయలేక పోతున్నామని తెలియజేశారు. జీఓ 33 రద్దు చేసే విధంగా, చర్యలు తీసుకునే విధంగా ప్రతిపక్షం నాయకులు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు దృష్టికి తీసుక వెళ్ళాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో ఫోరం బాధ్యులు చెరుకుపల్లి వీరయ్య, మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్, ఐతగాని నవీన్, బానోత్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు టి ఎస్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: పి ఆర్ టి యు టి ఎస్ మహబూబాద్ మండల నూతన కార్యవర్గ ఎన్నికలలో మండల అధ్యక్షురాలుగా కాపరబోయిన సుజాత,మండల ప్రధాన కార్యదర్శిగా కొప్పుల నాగరాజు ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా రాపోలు యాకయ్య,ఎన్నికల అధికారులుగా జి శ్రీధర్,వి.సీతారాములు, జనార్దన్ రెడ్డి, ప్రభుదాస్,యుగంధర్ రెడ్డి,భాస్కర్లు ఎన్నికలు నిర్వహించారు. ఉత్కంఠ భరితంగా జరిగిన ఎన్నికల్లో సుజాత,నాగరాజు తో పాటు వారి నూతన కార్యవర్గం ఎన్నికైంది.మండల అసోసియేట్ అధ్యక్షులుగా సత్యనారాయణరెడ్డి, మధు మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా బి కౌసల్య,సుశీల ఉపాధ్యక్షులుగా కే. వెంకటేశ్వర్లు,చంద్రశేఖర్ మహిళా ఉపాధ్యక్షులుగా రజనీ,విజయ కార్యదర్శులుగా కృష్ణయ్య,విజయ్ కుమార్,పర్వతాలు మహిళా కార్యదర్శులుగా మౌనిక,ఝాన్సీ రాణి, నవీనలు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మిర్యాల సతీష్‌రెడ్డి చాగర్లమూడి శ్రీధర్, ఏఐఎఫ్టీవో జాతీయ ఉపాధ్యక్షులు నూకల గీతారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుగులోతు హాల్యా నాయక్,వెంకట్ రెడ్డి కనకయ్య,లక్ష్మారెడ్డి, శ్రీధర్, వెంకన్న వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**: ఎస్పీ రోహిత్ రాజు**



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:పేకాట, కోడిపందాలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచి, కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా ఎస్పీ అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాల్వంచ డీఎస్పీ ఆర్.సతీష్ కుమార్ ఎస్పీకి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది నుంచి జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యలకు సత్వర న్యాయం అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో వివిధ వర్టికల్స్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును ఒక్కొక్కరిగా అడిగి తెలుసుకున్నారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సీసీటీఎన్ఎస్ 2.0లో కేసుల నమోదు, దర్యాప్తు వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా అప్‌డేట్ చేయాలని, ఈ-సాక్ష్య, నాట్ గ్రిడ్, గాండీవ వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు యయాతి రాజు, రాజేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తీజ్ వేడుకలకు శ్రీకారం చుట్టడం శుభపరిణామం

**: ఎంఎల్‌సి పింగళి శ్రీపాల్ రెడ్డి**




ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: బంజారాల పండుగల్లో ఒకటైన తీజ్ వేడుకలను ఉమ్మడిగా నిర్వహించుకునే కార్యక్రమానికి బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టడం శుభపరిణామమని ఎంఎల్‌సి పింగళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. బంజారా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ బానోత్ వీరు నాయక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని ప్రగతిమైదానంలో నిర్వహిస్తున్న తీజ్ వేడుకలను శుక్రవారం రాత్రి ఎమ్మెల్సీ సందర్శించారు. ఈనెల 15వ తేదీ నుంచి తొమ్మిదిరోజులపాటు తీజ్ వేడుకలను వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. బంజారాలంతా ఉమ్మడిగా పండుగలు జరుపుకోవడం పూర్వ కాలం నుంచి వస్తున్న ఆనవాయితీ అని అన్నారు. నేడు పట్టణీకరణ పెరిగిపోయి ఎవరికి వారు పండుగలు చేసుకోవడం వల్ల ఐక్యత లోపించినట్లు అన్పించేదని, కాని బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా తిరిగి బంజారాలంతా ఒకే వేదికపైకి వచ్చి పండుగలను జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. ఎమ్మెల్సీతో పాటు పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర బిక్షం గౌడ్, జిల్లా అధ్యక్షులు నరసయ్య, ప్రభాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్, రవీందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు రామారావు, ఈశ్వర్, రమేష్‌లు సైతం తీజ్ వేడుకలను సందర్శించి జేఏసీ కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లాల్‌సింగ్, జేఏసీ జిల్లా నాయకులు రమేష్ రాథోడ్, ధరావత్ కాన్షీరామ్, బానోత్ రమేష్, గుగులోత్ కేశవ్, బాలకృష్ణ, గుగులోత్ భద్రు, ధరావత్ కృష్ణ, భూక్య బాబులాల్, రుక్మిణి, ఘంసీ, రమేష్, మురళి, భరత్, సోషల్ మీడియా వినోద్, భూక్య రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయండి

*** మహబూబాబాద్ మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: వరంగల్ జిల్లా కేంద్రంలోని అండర్ బ్రిడ్జి లోగల ఎం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆగస్టు 23వ తారీకు ఉదయం 11 గంటలకు గౌడజన హక్కుల పోరాట సమితి,మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్,సెక్రెటరీ జనరల్ రాగుల సిద్దారములు గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ ముత్యం నర్సిములు గౌడ్ ముఖ్య అతిధులుగా పాల్గొంటారు,తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ నాయకులు తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు తెలంగాణ జిల్లాల లోని అన్ని జిల్లా అధ్యక్షులు,జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు,జిల్లా ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఈ సమావేశంలో సంఘ నిర్మాణం,రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు, రాష్ట్ర నాయకులను జిల్లాల ఇన్చార్జిలుగా నియమించడం, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి గడ్డం సమ్మయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిగే భద్రసేన గౌడ్,అధికార ప్రతినిధి లింగాల విరభద్రంగౌడ్,కురవి మండల అధ్యక్షులు తండా నాగేందర్ గౌడ్,కురవి గౌరవ అధ్యక్షులు గుండగని వెంకట నారాయణ గౌడ్ జిల్లా కార్యదర్శి మెరుగు మల్లేషం గౌడ్,గౌరవ అధ్యక్షులు గాడిపెల్లి శేఖర్ గౌడ్, కేసముద్రం డివిజన్ అధ్యక్షులు వడ్లకొండ సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు.

## నీటి కోసం కలెక్టరేట్ ఎదుట రైతుల నిరసన




జనగామ, ప్రజాస్ఫూర్తి : వర్షాలు లేక ఎండిపోతున్న పంటలను కాపాడాలని కోరుతూ వడ్లకొండ గ్రామానికి చెందిన రైతులు జనగామ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. గ్రామ సమీపం లోని కన్నెబోయినగూడెం, బొమ్మకూర్ రిజర్వాయర్ల నుంచి వెంటనే నీటిని వి డుదల చేసి వడ్లకొండ చెరువును గోదా వరి జలాలతో నింపాలని డిమాండ్ చేశారు. చెరువును నింపడం ద్వారా దిగువన ఉన్న ఐదు గ్రామాల రైతులకు కూడా ప్రయోజనం చేకూరుతుందని తె లిపారు. అధికారులు తక్షణమే స్పందిం చి రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడా లని రైతులు కోరారు. నిరసనలో రైతు లు హరీష్,రాజు,మల్లేష్,తిరుపతి, జగ దీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి స్థలాలు త్యాగం చేసిన వారిపై వేధింపులు ఆపాలి




జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా అభివృద్ధి కోసం ఇళ్లు,స్థలాలు త్యాగం చేసిన ఏసి రెడ్డినగర్ గుడిసెవాసులపై వేధింపులు, కక్షసాధింపు చర్యలు ఆపాలని సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ డిమాం డ్ చేశారు. పట్టణం లో నిర్వహించిన సీ పీఎం సమావేశంలో ఆయన మాట్లాడు తూ ప్రజలకు అందుబాటులో కలెక్టరేట్ నిర్మాణం కోసం ఏసిరెడ్డినగర్ గుడిసె వాసులు తమ నివాసాలను త్యాగం చేశారని, వారికి పునరావాసం కింద డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కల్పించారని గుర్తు చేశారు. ప్రస్తుతం కలెక్టరేట్ పరిస రాల్లో దళిత, బీసీ మహిళలు నిర్వహి స్తున్న వ్యాపారాలను తొలగించడం, ప్రజల రాకపోకలపై ఆంక్షలు విధించడం సరికాదన్నారు. ప్రజా సమస్యలను, ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నిస్తున్న ప్రతి పక్షాలు, ప్రజాసంఘాలపై అధికార దుర్వినియోగానికి పాల్పడకుండా అధి కారులు ప్రజల సమస్యలను సానుకూ లంగా పరిష్కరించాలని కోరారు. జిల్లా లో అధికారుల తీరుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని జోగు ప్రకాష్ విజ్ఞప్తి చేశారు. సమావేశం లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బి. గోపి,పట్టణ కమిటీ సభ్యులు బొట్ల శ్రవ ణ్, పల్లెర్ల లలిత,కళ్యాణం లింగం, మం గ బీరయ్య, పాము శ్రీకాంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రహారంలో కందాళ ప్రత్యేక పూజలు..



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: కూసుమంచి మండలం అగ్రహారం గ్రామంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం గ్రామంలో ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి కందాళ ప్రత్యేక అతిథిగా హాజరై అమ్మవారికి శేషవస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డి ముత్యాలమ్మ ఆలయనిర్మాణానికి భారీ విరాళం రూ.2లక్షలు అందించారని ఆలయకమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. శ్రావణ మాసంలో అమ్మవారి దర్శనం ఎంతో సంతోషాన్ని కలిగించిందని కందాళ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రవాణా వాహనాల పార్కింగ్ కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం

*** బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**



జగద్గిరిగుట్ట,ప్రజాస్ఫూర్తి: పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి నగర్ డివిజన్ లోని గాంధీ నగర్ ప్రధాన రహదారిలో గల డీసీఎం అసోసియేషన్ పార్కింగ్ స్థలాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం డీసీఎం అసోసియేషన్ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న జనాభా, ఇరుకైన రోడ్లు, వాహనాల రద్దీతో పారిశ్రామిక వాడలోని వస్తువులను రవాణా చేసే వాహనాల పార్కింగ్ సమస్య జటిలంగా మారిందన్నారు. డీసీఎం అసోసియేషన్ సభ్యుల పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పాటు పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు ఏసీపీ గిరి ప్రసాద్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, గాంధీ నగర్ డీసీఎం అసోసియేషన్ ప్రెసిడెంట్ సమ్మయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జాఫర్, సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# MOVIE TIME

## సంక్రాంతికి మహాకాళి



హనుమాన్ బ్లాక్‌బస్టర్ తర్వాత ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తోన్న మూవీ మహాకాళి. మైథలాజికల్ వార్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ సినిమాకు హనుమాన్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ క్రియేటర్‌గా వ్యవహరిస్తోన్నారు. భూమిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నాతో పాటు శ్రియా రెడ్డి, సముద్రఖని కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పూజ అపర్ణ కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు. మహాకాళి రిలీజ్ డేట్‌ను మేకర్స్ కన్ఫామ్ చేశారు. సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది జనవరి 8న ఈ మైథలాజికల్ మూవీ థియేటర్లలోకి రానున్నట్లు ప్రకటించారు. ఈ సినిమాలో మహాకాళిగా భూమిశెట్టి నటిస్తోండగా...రాక్షసుల గురువు శుక్రాచార్యుడిగా అక్షయ్ ఖన్నా కనిపించబోతున్నారు.

## పొలిటికల్ లీడర్‌గా చెన్నై క్వీన్



చెన్నై క్వీన్ త్రిష రాజకీయాల్లోకి అరంగేట్రం చేయబోతుంది. పాలిటిక్స్‌లో తన పవర్‌ను చూపించేందుకు రెడీ అయ్యింది. అయితే ఇదంతా రియల్ లైఫ్‌లో కాదు.. రీల్ లైఫ్‌లోనే. ఓ తెలుగు వెబ్‌సిరీస్‌లో త్రిష పొలిటికల్ లీడర్ పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఈ సిరీస్‌లో రాజకీయ నాయకురాలిగా త్రిష కనిపించబోతున్నారట. రాజకీయ చదరంగంలో తనకు ఎదురైన ఆటుపోట్లను ఓ లేడీ పొలిటీషియన్ ఎలా ఎదుర్కొందనే అంశాలతో ఈ సిరీస్ తెరకెక్కుతోన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

మా ఇంటి బంగారం డైరెక్టర్ నందిని రెడ్డి ఈ వెబ్‌సిరీస్‌కు దర్శకత్వం వహించబోతున్నట్లు చెబుతున్నారు. ఈ వెబ్‌సిరీస్ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో దక్కించుకుంది. కాగా విజయ్ టీవీకే పార్టీలో ఆమె చేరుతుందనే రూమర్ల నడుమ పొలిటికల్ లీడర్ పాత్రలో నటించబోతుండటం ఆసక్తికరంగా మారింది.

## నయన్ మూవీలో మెయిన్ విలన్‌గా



లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా తమిళంలో మూక్కుత్తి అమ్మన్ 2 పేరుతో ఫాంటసీ కామెడీ మూవీ రాబోతుంది. ఫస్ట్ పార్ట్ మూక్కుత్తి అమ్మన్‌లో నయన్ హీరోయిన్‌గా అమ్మవారి పాత్రలో మెప్పించగా సీక్వెల్‌లోనూ అమ్మవారి పాత్రలో మరోసారి అలరించబోతోంది. ఈసారి మరింత పవర్‌ఫుల్‌గా ఆమె పాత్ర సాగుతుందని అంటున్నారు. ఇందులో కోలీవుడ్ హీరోయిన్ రెజీనా మెయిన్ విలన్‌గా నటించనున్నట్లు సమాచారం. డార్క్ షేడ్స్‌తో చాలా ఇంటెన్స్‌గా ఆమె పాత్ర సాగనున్నట్లు చెబుతున్నారు. కాగా షూటింగ్ పూర్తి కావడానికి ముందే ఈ మూవీ ఓటీటీ హక్కులు అమ్ముడుపోయాయట. దక్షిణాదితో పాటు హిందీ డిజిటల్ రైట్స్‌ను జియో హాట్‌స్టార్ దాదాపు 50 కోట్లకు సొంతం చేసుకున్నట్లు చెబుతున్నారు. సుందర్ సీ దర్శకత్వం వహిస్తున్నారు.

## గాంధారి.. నేరుగా ఓటీటీలోకి



తాప్సీ హీరోయిన్‌గా నటించిన లేడీ ఓరియెంటెడ్ బాలీవుడ్ మూవీ గాంధారి థియేటర్లను స్కిప్ చేస్తూ నేరుగా ఓటీటీలో రిలీజ్ కాబోతుంది. సెప్టెంబర్ 3 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతుంది. ఈ మూవీలో తాప్సీ తల్లి పాత్రలో కనిపించబోతుంది. మురికివాడలకు చెందిన హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠా బారి నుంచి తన కూతురిని ఓ తల్లి ఎలా కాపాడుకుందనే పాయింట్‌తో ఈ మూవీ రూపొందుతోన్నట్లు సమాచారం. ఇశ్వాక్ సింగ్, ఛాయా కదమ్, స్వాస్తిక ముఖర్జీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రివేంజ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాకు రాఘవేంద్రరావు మాజీ కోడలు కనికా ధిల్లాన్ రైటర్‌గా, ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తోంది. దేవాషిష్ మాకీజా దర్శకత్వం వహించారు.

## దివికేగిన దిగ్గజ నటి

### అనారోగ్యంతో షావుకారు జానకి కన్నుమూత





**టాలీవుడ్‌లో విషాదం నెలకొంది. అలనాటి దిగ్గజ నటి షావుకారు జానకి శుక్రవారం చెన్నైలో కన్నుమూశారు. గత కొంత కాలంగా శ్వాసకోశ, వృద్ధాప్య సంబంధిత సమస్యలతో బాధపడుతోన్న ఆమె చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. సుదీర్ఘ సినీ ప్రయాణంలో తమిళం, మలయాళం, తెలుగు భాషల్లో ఆమె 400కు పైగా సినిమాల్లో నటించారు. 200 సినిమాల్లో హీరోయిన్‌గా నటించి తనదైన ముద్ర వేసుకున్నారు. ఎన్టీఆర్ హీరోగా 1950లో రూపొందిన షావుకారు పెద్ద హిట్టవ్వడంతో ఆ సినిమా పేరే జానకి ఇంటిపేరుగా మారింది.**

**రక్షా రేఖతో మొదలు..**



జానకి అసలు పేరు టేకుమళ్ల జానకి. ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో 1931 డిసెంబర్ 12న జన్మించారు. 15 ఏళ్లకే శంకరమంచి శ్రీనివాసరావును వివాహమాడి ఆర్థిక ఇబ్బందుల కారణంగా సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. 1949లో వచ్చిన రక్షా రేఖ మూవీతో సినీ ప్రయాణం మొదలెట్టారు. కన్యాదానం, వద్దంటే పెళ్లి, జయం మనదే, పాండురంగ మహత్యం, భాగ్యరేఖ, రేచుక్క పగటిచుక్క, డాక్టర్ చక్రవర్తితో పాటు పలు సూపర్ హిట్ సినిమాల్లో హీరోయిన్‌గా నటించింది. గీతాంజలి, దేవి, శుభాకాంక్షలు, రంగూన్ రౌడీతో పాటు పలు సినిమాల్లో బామ్మ పాత్రలతో మెప్పించింది. తెలుగులో చివరగా అన్నీ మంచి శకునములే మూవీలో మెరిశారు. సంసారం ఒక చదరంగం మూవీకి ఉత్తమ సహాయనటిగా నంది అవార్డును అందుకున్నారు. సినీ రంగానికి చేసిన సేవలకు 90 ఏళ్ల వయసులో జానకికి కేంద్ర ప్రభుత్వం 2022లో పద్మశ్రీ పురస్కారం ప్రకటించింది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.